# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 05, నవంబర్ 2026 | 16 పేజీలు


## వర్షపునీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలు పెంపొందించుకోవాలి



16లో.. జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



## మార్కెట్ చైర్మన్ పదవి

2 లో..

# నియామకం ఎప్పుడో..!?

**అశావాహుల ఎదురుచూపు**

**చైర్మన్ పదవి లేక కుంటుపడుతున్న అభివృద్ధి పంటల విక్రయాలపై పర్యవేక్షణ కరువు**

చిట్యాల, నవంబర్ 4 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి భర్తీ ఎప్పుడు జరుగుతుందో అని రైతులు ఎదురుచూస్తున్నారు. పంటల ఉత్పత్తులు చేతికందే సమయానికి సైతం చైర్మన్ పదవి భర్తీ కాకపోవడం విమర్శలకు తావిస్తుంది. గత చైర్మన్ పదవి కాలం జూలై 22 ,2026 తో ముగిసిందని సంబంధిత అధికారులు తెలిపారు. అప్పటినుండి చైర్మన్ పదవి ఖాళీగా ఉంది. అయితే గతంలో ఉన్న రిజర్వేషన్ మారిందని ఎస్సీ జనరల్ కేటగిరికి కేటాయించినట్లు అధికారులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ ఆశావాహులు అధిష్టానం వద్దకు బారులు తీరుతున్నట్లు తెలుస్తోంది. పలుకుబడి ఉన్న నాయకులను ఆశ్రయించి తమదైన శైలిలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. చైర్మన్ పదవి ఖాళీగా ఉండడంతో, రైతులు ఉత్పత్తి చేసిన పంటల కొనుగోళ్లలో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలి



వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి. రాజారెడ్డి



16లో..

వరంగల్ నవంబర్ 4 ప్రభాతవార్త

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.వోలు ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఆయా కార్యక్రమాల అమలులో ఉన్న పెండింగ్ పనులు బ్యాక్‌లాగ్‌లను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని, కార్యక్రమాల అమలులో మరింత పురోగతి సాధించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, సంబంధిత కార్యక్రమాల..

## ప్రవళిక మృతి పట్ల తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ తీవ్ర సంతాపం



2 లో..

టి డబ్ల్యూ యు అధ్యక్ష, కార్యదర్శులు మొగుళ్ళ రాజిరెడ్డి, ఇ. అశ్వద్ధామ రెడ్డి

ప్రభాతవార్త, నవంబర్ 04, హన్మకొండ టౌన్ :

మణుగూరు ఆర్టీసీ డిపోలో మహిళా కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవళిక పది రోజులుగా మృత్యువుతో పోరాడి మృతి చెందడం పట్ల తెలంగాణ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మొగుళ్ళ రాజిరెడ్డి, ఇ. అశ్వద్ధామ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ ప్రవళిక అకాల మరణం అత్యంత బాధాకరమని, ఆమె మృతి వార్త తమను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.

## విద్యా విజయాలే లక్ష్యం.. ఉపాధ్యాయులదే కీలక పాత్ర..




2వ పేజీలో...

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త నవంబరు 4:

విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులు నిత్య స్ఫూర్తిగా నిలుస్తారని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపి, పోటీ ప్రపంచంలో రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు.బుధవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో పదో తరగతి వార్షిక పరీక్షలు-2027 సంసిద్ధతపై ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల కష్టసుఖాల్లో అండగా ఉంటాం : మంత్రి సీతక్క.**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ములుగు జిల్లా ఉత్తమ స్థానాలు సాధించిందన్నారు. గిరిజన ప్రాంత విద్యార్థులు సైతం ప్రతిభ చాటగలరని నిరూపించారని ప్రశంసించారు. ఉపాధ్యాయుల కృషిని మర్చిపోమని, వారి కష్టసుఖాల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.విద్యార్థులకు సబ్జెక్టులపై ఆసక్తి పెంచడంతోపాటు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

- చదువుతోపాటు భావవ్యక్తీకరణ, కంప్యూటర్ పరిజ్ఞానం పెంచాలని సూచన
- పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని ఆదేశాలు
- మంత్రి సీతక్క

# మార్కెట్ చైర్మన్ పదవి నియామకం ఎప్పుడో..!?



మొదటి పేజీ తరువాయి..

విక్రయాలపై పర్యవేక్షణ కరువవడంతో వ్యాపారస్తులు రైతులను నిలువెల్ల దోచుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. 15 మే 2020 లో చిట్యాల వ్యవసాయ మార్కెట్ స్వయం ప్రతిపత్తి పొందింది. అప్పటివరకు పరకాల వ్యవసాయ మార్కెట్ కు అనుసంధానంగా కొనసాగింది. అనంతరం తొలిసారిగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగుళ్లపల్లి మండలం ఇస్సి పేట గ్రామానికి చెందిన కొందరి రమేష్ నియమితులయ్యారు. ఐదు నెలలపాటు పనిచేసిన అనంతరం కమిటీలను రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనంతరం మండల కేంద్రానికి చెందిన గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ చైర్మన్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లపాటు పూర్తి కాలం పనిచేశారు. ఆమె పదవీకాలం జులై 22 తో ముగిసినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం ఎస్సీ జనరల్ కేటగిరికి రిజర్వేషన్ మారడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిష్టానం వద్దకు వెళ్లి తమ దైన శైలిలో ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఎస్సీ కేటగిరికి చెందిన మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య చిట్యాల మండలం నుండి ప్రయత్నాలు చేస్తున్నట్లు, టేకుమట్ల మండలం నుండి పెద్దపల్లి గ్రామానికి చెందిన మండల పార్టీ కోశాధికారి శాస్త్రాల కిరణ్ లు చైర్మన్ పదవి ఆశించే ఆశావాహుల్లో ఉన్నట్లు తెలుస్తుంది. అధిష్టానం చైర్మన్ పదవిని ఎప్పుడు భర్తీ చేస్తుందో, పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కుంటు పడకుండా ఉండేందుకు చైర్మన్ పదవిని వీలైనంత త్వరలో అధిష్టానం భర్తీ చేయాలని రైతులు కోరుచున్నారు.

# ప్రవళిక మృతి పట్ల తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ తీవ్ర సంతాపం

మొదటి పేజీ తరువాయి..



ప్రజా రవాణా వ్యవస్థలో విధులు నిర్వహిస్తూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసిన ప్రవళిక మృతి తీరని లోటని అన్నారు. ఆమె కుటుంబానికి ఇది పూడ్చలేని విషాదమని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందిస్తూ , ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపడతామని, బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇళ్లు, 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇస్తామని రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు ప్రకటించడం పట్ల తెలంగాణ ఖిగిది వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వంతో, యాజమాన్యంతో మాట్లాడి కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబానికి అండగా ఉంటామని ఎల్లవేళల కార్మికుల పక్షాన పోరాడుతామని రాజిరెడ్డి ఇ. అశ్వద్ధామ రెడ్డి తెలిపారు.

# విద్యా విజయాలే లక్ష్యం... ఉపాధ్యాయులదే కీలక పాత్ర..

మొదటి పేజీ తరువాయి..

పునశ్చరణ, సాధన పరీక్షల ద్వారా అభ్యసన స్థాయిని పరిశీలించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలన్నారు. వసతిగృహ విద్యార్థులపైనా దృష్టి సారించాలని కోరారు. కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో చదువుతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించాలని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల విద్యార్థుల్లో బిడియం తొలగించి ఆత్మవిశ్వాసం నింపాలన్నారు.విద్యతోపాటు రహదారులు, పర్యాటకం, మౌలిక వసతులు తదితర రంగాల్లోనూ ములుగు జిల్లాను ముందుంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి ఉపాధ్యాయులు, అధికారులు తమ సూచనలు అందించాలని కోరారు.

**జిల్లాను విద్యా ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిపిన ఘనత ఉపాధ్యాయులదే.**

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత సహదేవరావు.**

ములుగు జిల్లాను విద్యా ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిపిన ఘనత ఉపాధ్యాయులదేనన్నారు. వరుస విజయాలు వారి అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి మరోసారి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిలో నమ్మకం పెంచి ప్రోత్సహించాలని సూచించారు. తన ఎదుగుదలలోనూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఉందని గుర్తుచేశారు.



**మరోసారి పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి : డీఈఓ సిద్ధార్థరెడ్డి.**

డిసెంబర్ లోగా సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని డీఈఓ సిద్ధార్థరెడ్డి తెలిపారు. విద్యార్థులను అభ్యసన స్థాయిని బట్టి ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి ప్రత్యేక బోధన అందిస్తామన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతతోపాటు రాష్ట్రంలో మరోసారి ములుగును ప్రథమ స్థానంలో నిలిపేందుకు కార్యాచరణ రూపొందించామని, ఇప్పటికే ఆ దిశగా ఉపాధ్యాయులను విద్యార్థులను సన్నద్ధం చేశామని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్ధన్, జీసీడీఓ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బియ్యం దుకాణాల్లో ధరల పట్టిక తప్పనిసరి

**అధిక ధరలకు విక్రయిస్తే 6ఏ కేసులు నమోదు**

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్ హెచ్చరిక**

**కొత్తగూడెం, నవంబర్ 4 ప్రభాతవార్త:**

బియ్యం విక్రయాల్లో వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ హెచ్చరించారు. సివిల్ సప్లైస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం కొత్తగూడెం పట్టణంలోని పలు బియ్యం విక్రయ దుకాణాలను అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ డి. శంకర్ రావుతో పాటు సంబంధిత అధికారులు తనిఖీ చేశారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికను తప్పనిసరిగా ఏర్పాటు చేసి, అందులో పేర్కొన్న ధరలకే బియ్యం విక్రయించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే నిత్యావసర సరుకుల చట్టం కింద 6ఏ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని బియ్యం దుకాణాల యజమానులు ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తిస్తే వినియోగదారులు సివిల్ సప్లైస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

**రైతన్నకు కన్నీటి కష్టాలు**

**అర్ధరాత్రి ఈదురుగాలులతో భారీ వర్షం**

**పొంగిపొర్లిన వాగులు.. నిలిచిన రాకపోకలు**

**నేలవాలిన మిరప, రాలిన పత్తి, కూలిన కూరగాయల పందిళ్లు**

**వరి సహా అన్ని పంటలపై తుఫాన్ దెబ్బ**

**అప్పుల ఊబిలోకి రైతాంగం**

# మురసు బీభత్సం





**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 4:**

ముందుగా వచ్చిన అర్నబ్ తుఫాన్ రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగించినప్పటికీ, పంటలపై పెద్దగా ప్రభావం చూపకపోవడంతో అన్నదాతలు ఊపిరి పీల్చు కున్నారు. అయితే ఆ ఊరట ఎంతోకాలం నిలవలేదు. ఒక్కరోజు వ్యవధిలోనే మురసు తుఫాన్ రూపంలో ప్రకృతి మరో సారి రైతులపై పంజా విసిరింది. మంగళ వారం అర్ధ రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో జూలూరుపాడు మండలంలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన పంటను కాపాడు కోలేక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

### నేలవాలిన మిరప.. రాలిన పత్తి

రెండు రోజులుగా కొనసాగుతున్న మురసు తుఫాన్ ప్రభావంతో మండలంలోని పత్తి, మిరప పంటలు తీ వ్రంగా దెబ్బతిన్నాయి. బలమైన ఈదురుగాలులకు మిర ప తోటల్లో మొక్కలు వేళ్లతో సహా నేలకొరిగాయి. చేతి కొచ్చిన పత్తి చేలలో దూదిపింజలు నేలరాలిపోయా యి. పత్తి కాయలకు వర్షపు నీరు తగలడంతో నల్లబడి, నాణ్యత దెబ్బతిని రాలిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో దిగుబడిపై ఆశలు పెట్టుకున్న రైతులకు తీవ్ర నిరాశ ఎదురైంది.

### కుప్పకూలిన కూరగాయల పందిళ్లు

మండలంలోని పడమటి నరసాపురం ప్రాంతంలో రైతులు దొండ, బెండ, వంగ, చిక్కుడు, దోస, కాకర తదితర కూరగాయలను విస్తారంగా సాగు చేస్తున్నారు. తుఫాన్ గాలులు, భారీ వర్షం ధాటికి కూరగాయల పం దిళ్లు కూలిపోయాయి.తీగజాతి పంటలు నేలకొరిగి, పం టలు దెబ్బతిన్నాయి. వేలాది రూపాయలు పెట్టుబడు లు పెట్టి సాగు చేసిన కూరగాయల తోటలు కళ్ల ముందే దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కోతకు వచ్చిన వరి పంటకూ దెబ్బ

మండలంలో అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న పత్తి, మిరప పంటలతో పాటు వలు గ్రామాల్లో కోతకు సిద్ధం గా ఉన్న వరి పంట కూడా వర్షాల ప్రభావానికి గురైంది. ఎడతెరిపి లేని వర్షం, ఈదురుగాలుల కారణంగా పంట లకు నష్టం వాటిల్లింది. ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్న రైతులకు తుఫాన్ రూపంలో మరో విపత్తు ఎదురైంది. పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదోనన్న ఆందోళనతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పంట నష్టంతో అప్పుల భారం మరింత పెరిగే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

### పొంగిపొర్లిన వాగులు.. నిలిచిన రాకపోకలు

భారీ వర్షం కారణంగా మండలంలోని సూరారం, మాచినేనిపేట, బేతాళపాడు, గుండ్లరేవు, అన్నారుపా డు, పాపకొల్లు, కాకర్ల తదితర ప్రాంతాల్లోని వాగులు వరద ఉధృతితో పొంగిపొర్లాయి. వాగులపై నుంచి వర ద నీరు ప్రవహించడంతో పలు మార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు, వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### వాగుల వద్ద అధికారుల అప్రమత్తత

వరద ఉధృతితో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసు కోకుండా పోలీసు, మండల యంత్రాంగం అప్రమత్త మైంది. ఎస్సై జీనత్ కుమార్, అదనపు ఎస్సై మనీషా, మండల అధికారులు వాగుల వద్దకు చేరుకుని వరద ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

### పరిహారం కోసం రైతుల ఎదురుచూపులు

వరుస తుఫాన్లు, అకాల వర్షాలు రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి, వేలాది రూపా యలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు కళ్లముందే దెబ్బతినడంతో రైతాంగం పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. మండలవ్యాప్తంగా పంట నష్టాన్ని యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంథనిలో ఆగని ఇసుక మాఫియా..

- ప్రజల ప్రాణాలకు రక్షణ కరువు..

- ఇసుక లారీల ఇష్టారాజ్యం వల్లే అమాయకుల ప్రాణాలు బలి..

- బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం కుమార్తెకు ఉద్యోగం కల్పించాలి..

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లా నారాయణరెడ్డి..

మహాదేవపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:

మహాదేవపూర్ మండలం బీరసాగర్ వద్ద ఇసుక లారీ ప్రమాదంలో మరణించిన పోత స్వామి కుటుంబానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి, సంఘీభావం తెలిపి కుటుంబాన్ని పరామర్శించారు. వారు మాట్లాడుతూ..మంథని నియోజకవర్గంలో ఇసుక లారీల ప్రమాదాలు, అక్రమ ఇసుక రవాణాపై నియంత్రణ ఎప్పుడు విధిస్తారని ఆయన ప్రశ్నించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇసుక లారీ ఢీకొని పోత స్వామి మృతి చెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇసుక లారీల అతివేగం, అడ్డూ అదుపులేని రవాణాతో సామాన్య ప్రజల ప్రాణాలు బలవుతున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మంత్రి శ్రీధర్‌బాబును ప్రశ్నించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తు చర్యలతో ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించడంతో పాటు, ఆయన కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇసుక సంపదపై చూపుతున్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపైనా చూపాలని, ఇసుక లారీల రవాణాపై కఠిన నియంత్రణ విధించి మరో ప్రాణం బలికాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. వారి వెంట బిజెపి మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, బిజెపి నాయకులు ఉన్నారు.

## యువతి మృతదేహంతో ఆందోళనకు సిద్ధం

- మృతికి యువకుడే కారణమంటు ఆరోపణ

- చెన్నారావుపేట పోలిస్టేషన్ వద్ద ఉద్రిక్తత

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:



తమ కూతురు మృతికి యువకుడే కారణమంటూ బందువులు ఆందోళనకు సిద్ధమవ్వడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం నెలకొంది. నరసంపేట మండలం చంద్రయ్యపల్లి నరగామ శివారు బుచ్చినాయక్‌తండాకు చెందిన అజ్మీర కమల, సమ్మయ్య దంపతుల కూతురు వైష్ణవి మధ్యప్రదేష్‌లోని జబల్‌పూర్ ఐఐటిలో 3వ సంవత్సరం చదువుతుంది. ఈ క్రమంలో హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. కాగా తన కూతురు మృతికి చెన్నారావుపేట మండలం పాపయ్యపేట ఉమ్మడి గ్రామ శివారు అమృతండాకు చెందిన బోడ సుమన్ అనే యుకుడు కారణమంటూ కుటుంబ సభ్యులు, బందువులు ఆందోళనకు సిద్ధమయ్యారు.

### - పోలిస్టేషన్ వద్ద ఉద్రిక్తత...

కాగా పోస్టుమార్టం అనంతరం అక్కడి నుండి నేరుగా యువతి మృతదేహాన్ని అమృతండా యువకుడి ఇంటికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అప్పటికే విషయం తెలుసుకున్న ఎస్ఐ గోవర్ధన్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలిస్టేషన్ సమీపంలోనే వారిని అడ్డుకున్నారు. అప్పటికే బందువులు, అధిక సంఖ్యలో తరళివచ్చారు. మాయ మాటలు చెప్పి తన కూతురిని మోసం చేశాడని వారు ఆరోపించారు. ముమ్మాటికి యువకుడు సుమన్ ఇందుకు కారణమని వారు శాపనార్థాలు పెడుతూ విలపించారు. శవాన్ని తరళించేందుకు యత్నిస్తుండగా పోలిసులతో వారికి కొంత సేపు వాగ్వివాదం నెలకొంది. పెద్ద ఎత్తున ఆందోళన కారులు అక్కడికి రావడంతో స్టేషన్ వద్ద ఉద్రిక్తతత నెలకొంది. ఈ క్రమంలో ఎస్ఐ గోవర్ధన్ చాకచక్యంతో వ్యవహరించారు. ఆందోళన చేయవద్దంటూ వారికి నచ్చచెప్పి శవాన్ని అక్కడి నుంచి తిరిగి పంపించారు.



## లారీ ప్రమాదంలో పోత స్వామి మృతి...

- బీరసాగర్ మృతుడి కుటుంబానికి పోలీసుల హామీ..

- రెండు రోజుల ధర్నా విరమణ

- రూ.5o లక్షల పరిహారం, న్యాయం కోసం జాతీయ రహదారిపై ఆందోళన..!

- బాధిత కుటుంబానికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మహాదేవపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బీరసాగర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పోత స్వామి (45) మృతి చెందడంతో, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంధువులు, గ్రామస్తులు చేపట్టిన ఆందోళన పోలీసుల హామీతో ముగిసింది. మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి మహాదేవపూర్ జాతీయ రహదారిపై చేపట్టిన ధర్నా రెండు రోజుల పాటు తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగింది. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని మరియు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకారులు రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసనకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నేరుగా హాజరై బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు. వారి డిమాండ్లు న్యాయమైనవని పేర్కొంటూ చివరి వరకు అండగా నిలిచారు. ధర్నా సమయంలో పోలీసులు పలుదఫాలుగా ఆందోళనకారులతో చర్చలు జరిపినప్పటికీ, స్పష్టమైన పరిహార హామీ లభించే వరకు విరమించేది లేదని గ్రామస్తులు భీష్మించుకూర్చున్నారు. చివరకు బుధవారం మధ్యాహ్నం పోలీసు ఉన్నతాధికారులు కల్పించుకుని, మృతుడి కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూస్తామని రాతపూర్వక స్పష్టమైన హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. దీంతో రెండు రోజులుగా స్తంభించిన జాతీయ రహదారిపై రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. ఇచ్చిన హామీలను అధికారులు ఏ మేర అమలు చేస్తారనే దానిపై స్థానికంగా చర్చ నడుస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో బిట్స్ విద్యార్థి మృతి



నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి మృతిచెందిన సంఘటన బుదవారం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బిట్స్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తరగతులు ముగించుకొని టూవిలర్‌పై వరంగల్ వైపు వస్తుండగా వరంగల్ నుంచి నర్సంపేట వైపు వస్తున్న టాటా ఏసీ వాహనం డీకొట్టింది. దీంతో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారు. వీరిలో రాజ్‌కుమార్ అనే విద్యార్థి మృతిచెందగా మరో విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే వాతావరణ సమతుల్యత...

- వివేకానంద కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వందన

- ఎల్ నినోపై వివేకానంద హైస్కూల్ విద్యార్థుల భారీ అవగాహన ర్యాలీ

కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త:

స్థానిక వివేకానంద ఉన్నత పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు విద్యార్థులతో అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వందన జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాల ఆవరణ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ గారేపల్లి ముఖ్య వీధుల గుండా సాగింది. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని పర్యావరణాన్ని కాపాడుకుందాం, మొక్కలు నాటుదాం, నీటిని పొదుపుగా వాడదాం అంటూ చేసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వాతావరణంలో

## నేరాలు-దారుణాలు

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయిన వ్యక్తిని కాపాడిన కాజీపేట రైల్వే పోలీసులు

కాజీపేట్ మండలం(ప్రభాతవార్త) నవంబర్ 04:



కుటుంబ సమస్యలతో జీవితంపై విరక్తిచెందిఆత్మహత్యచేసుకోవాలనే ఉద్దేశంతో కాజీపేట రైల్వే స్టేషన్‌కు వచ్చిన 50 ఏళ్ల వ్యక్తిని కాజీపేట రైల్వే పోలీసులు గుర్తించి, సురక్షి తంగా కాపాడి కుటుంబ సభ్యులకు అప్పగించారు.వివరాల్లోకి వెళితే,సిద్ధిపేటజిల్లా,కోహెడ మండలం, సముద్రాల గ్రామానికి చెందినబోదాసు. రాజయ్య (50), తండ్రి బుచ్చయ్యకు ఇద్దరుకుమార్తెలుఉన్నారు.ప్రస్తుతంకుమార్తెలుఆయనయోగక్షేమాలను చూసుకుంటున్నప్పటికీ, వారి కుటుంబ సభ్యులు తనను సరిగా చూసుకోవడం లేదనే మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలనేఉద్దేశంతోకాజీపేటరైల్వేస్టేషన్‌కుచేరుకున్నారు.ఈవిషయంతెలుసుకున్నఆయనబంధువులుకోహెడపోలీసులనుఆశ్రయించగా, కోహెడ పోలీసులు వెంటనే కాజీపేట రైల్వే పోలీసులకు సమాచారంఅందించారు.సమాచారం అందుకున్న కాజీపేట రైల్వే ఎస్ఐ అభినవ్,సిబ్బందిసర్వేశ్,రాఘవేంద్ర ,వెంకన్నలతో కలిసి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టి రాజయ్యను గుర్తించారు. అనంతరం ఆయనను సురక్షితంగా కాజీపేటరైల్వేపోలీస్టేషన్‌కుతీసుకువచ్చారు.వెంటనేకుటుంబసభ్యులకుసమాచారంఅందించగా, వారు కాజీపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభినవ్ రాజయ్యకు ఆయన కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి,కుటుంబసభ్యులుఆయనపట్లప్రేమాభిమానాలతో వ్యవహరిస్తూ తగినశ్రద్ధతీసుకోవాలనిసూచించారు.అనంతరంరాజయ్యనుకుటుంబసభ్యులతో కలిసిసురక్షి తంగా స్వగ్రామానికి పంపించారు.ప్రజల ప్రాణాలను కాపాడటమే రైల్వే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ఆపదలో ఉన్నవారు కనిపిస్తే వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని కాజీపేట రైల్వే పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఇరువురు వ్యక్తులను డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

పాలకుర్తి, నవంబరు 4 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం వల్మిడి గ్రామానికి చెందిన సొహైల్, పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కౌశిక్ గంజాయి టెస్ట్ పాజిటివ్ రావడంతో వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి 15రోజులు జనగాం డిఅడిక్షన్ సెంటర్‌కి తరలించినట్లు పాలకుర్తి ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు.ఎవరైన చెడువ్యసనాలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చేర్యలు తీసుకుంటమన్నారు.. ఇప్పటి నుంచైనా గంజాయి అలవాటు ఉంటె వారు మానుకోవలని హెచ్చరించారు. మత్తు పదార్థాలు సేవిస్తున్న, విక్రయిస్తున్న, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వారివివరాలు తెలిసిన వారు ప్రత్యక్షంగా లేదా ఫోన్ ద్వారానైనా తనను సంప్రదించవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



వేగంగా వస్తున్న మార్పుల వల్ల ఎల్ నినో వల్ల వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలు ఏర్పడుతున్నాయని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ.. నీటిని పొదుపుగా వాడటం, ఇంకుడు గుంతల ఏర్పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా ఈ సవాళ్లను ఎదుర్కోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు సమష్టి కృషి అవసరం...

### - చింతకాని కాంప్లెక్స్ సమావేశంలో జిల్లా అకాడమిక్ ప్యానెల్ సభ్యులు అనపర్తి తిరుపతి

కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి, నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా అకాడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు అనపర్తి తిరుపతి పిలుపునిచ్చారు. కాటారం మండలంలోని చింతకాని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శైలజ అధ్యక్షతన నిర్వహించిన కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం, గణితంలో పునాది నైపుణ్యాల కల్పన కీలకమని తిరుపతి పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో



తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, విద్యార్థులు తరగతి స్థాయి సామర్థ్యాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించడంతో పాటు బోధనాభ్యసన సామగ్రి, వినూత్న పద్ధతులను వినియోగించాలని సూచించారు. పాఠశాలల బలోపేతం ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే సాధ్యమవుతుందని, బోధనా అనుభవాలను పరస్పరం పంచుకోవాలని ఆకాంక్షించారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్స్ ఎన్. సత్యనారాయణ, వేణుగోపాల్, పరమేశ్వర్ మరియు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### - బాధితులకు తక్షణ న్యాయం అందించాలి...

### - పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

**మహాదేవపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయన స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు మరియు స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ... పెండింగ్ కేసుల విచారణను వేగవంతం చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే




ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించిన ఎస్పీ, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి మార్గదర్శనం చేశారు. వారితో పాటు కాటారం డీఎస్పీ అమరగాని సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సై ఎం. సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినోపై సాంస్కృతిక సారథి కళాకారుల పాటల అవగాహన..

### - కాటారం మండలం దేవరంపల్లిలో జానపద ఆటపాటలతో చైతన్యం

కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులపై ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటల రూపంలో విస్తృత అవగాహన కల్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా డీపీఆర్ఓ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం కాటారం మండలంలోని దేవరంపల్లి గ్రామంలో ఈ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు తమ ఆటపాటల ద్వారా ఎల్‌నినో కారణంగా ఏర్పడే తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతలు, వ్యవసాయ రంగంపై పడే ప్రతికూల ప్రభావాలను ప్రజలకు వివరించారు. రైతులు సాగునీటి లభ్యత ఆధారంగానే వరి వేయాలని, నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో పెసలు, శనగలు, కందులు, నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని



సూచించారు. అలాగే ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా తగినంత నీరు తాగాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని తెలిపారు. నీటితో పాటు విద్యుత్తును కూడా పొదుపుగా వినియోగించాలని కోరారు. జానపద కళారూపాల ద్వారా పర్యావరణ పరిరక్షణ, ముందస్తు జాగ్రత్తలపై కళాకారులు వేసిన పాటలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కమ్మల ప్రవీణ్ కుమార్, పులి రాధిక, కాస స్వాతి, ఆత్మకూరి మహేందర్, ఓనపాకల కుమార్, చిలుముల మధుబాబు, గడ్డం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పంటలలో చీడపీడల నివారణకు జీవనియంత్రణ పద్ధతులు పాటించాలి....

### - నానో యూరియా, నానో డీఏపీ వినియోగంతో పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది

### - మండల వ్యవసాయ అధికారి ఎ.సంపత్..

పలిమెల, నవంబర్ 4,ప్రభాతవార్త:

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించుకొని, పంటల సాగులో నూతన యాజమాన్య పద్ధతులను అనుసరించాలని మండల వ్యవసాయ అధికారి ఎ. సంపత్ సూచించారు. బుధవారం పలిమెల మండలంలోని పంకెన గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సంస్థ సహకారంతో రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్షేత్ర ప్రదర్శన చేపట్టి వివిధ వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎ.సంపత్ మాట్లాడుతూ.. పంటలలో తెగుళ్ల నివారణకు సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ అనే మేలు చేసే సూక్ష్మజీవులతో కూడిన జీవనియంత్రణ ఉత్పత్తిని వినియోగించడం వల్ల మొక్కల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తద్వారా వివిధ రకాల తెగుళ్లను పంటలు సమర్థవంతంగా




తట్టుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే రైతులు సాధారణ యూరియా, డీఏపీ వినియోగాన్ని 25 శాతం వరకు తగ్గించి, వాటి స్థానంలో నానో యూరియా, నానో డీఏపీని సూచించిన విధంగా వినియోగించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంట దిగుబడులు 4 నుంచి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ ఒక కిలో ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంకెన సర్పంచ్ పాగే వైకుంఠం, వ్యవసాయ విస్తరణ అధికారి జి. శరత్, రైతులు కమ్మల తిరుపతి, కమ్మల రాజేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళా రైతులకు నవీన వ్యవసాయ పద్ధతుల్లో శిక్షణ..

### - ఏజెన్సీ సహకారంతో సెర్ప్ ఆధ్వర్యంలో ఐఎఫ్‌సీ క్లస్టర్ ఏర్పాటు

### - రేగులగూడెం, ధన్వాడ, గంగారం, శంకరంపల్లి గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ అమలు..

### - సాంకేతికతను జోడించి ఔత్సాహిక మహిళా రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యం...

కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త :



మండల సమాఖ్య కార్యాలయంలో సెర్ప్ ఆధ్వర్యంలో, వాసన్ ఎన్జీవో టెక్నికల్ సపోర్ట్ ఏజెన్సీ సహకారంతో సమీకృత వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని రేగులగూడెం, ధన్వాడ, గంగారం మరియు శంకరంపల్లి గ్రామపంచాయతీలను కలుపుకొని ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ సమగ్ర వ్యవసాయ క్షేత్రంగా ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ గ్రామాల్లోని ఔత్సాహిక మహిళా రైతుల ఆదాయాన్ని అభివృద్ధి చేసేందుకు, ప్రస్తుతమున్న వ్యవసాయ పద్ధతులకు నవీన సాంకేతిక మెలకువలను జోడించి లాభాలు సాధించేలా ఈ శిక్షణలో అవగాహన కల్పించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కింద రాబోయే రోజుల్లో ఈ నాలుగు గ్రామపంచాయతీల పరిధిలోని రైతులందరికీ సెర్ప్ ద్వారా నిరంతరం సేవలు అందిస్తామని ఫామ్ డిపిఎం రవి మరియు ఏపీఎం రవీందర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వాసన్ ఎన్జీవో ప్రతినిధులు అనిల్, ప్రేమ్ సతీష్‌లు పాల్గొని నవీన వ్యవసాయ పద్ధతులు, టెక్నిక్స్ గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు, నాలుగు గ్రామపంచాయతీల వీవో అధ్యక్షులు, సీసీలు, వీవోఏలు మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.

# పీఆర్‌సీ సాధన కోసం ఉద్యోగుల సమరభేరి...

### - కాటారంలో పీఆర్‌సీ సాధన సమితి ఏర్పాటు..

### - చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని పిలుపు...

కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త: నూతన పే రివిజన్ కమిషన్ (పీఆర్‌సీ) అమలులో ప్రభుత్వం రికార్డు స్థాయిలో జాప్యం చేస్తుండటంతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పీఆర్‌సీ సాధనే ధ్యేయంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఉద్యోగులు సమరభేరి మోగించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు అతీతంగా పీఆర్‌సీ సాధన కోసం సమైక్య పోరాటానికి కాటారం కేంద్రంగా పీఆర్‌సీ సాధన సమితిఖిని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నుండి వస్తున్న నిరాశ, నిస్పృహలను అధిగమించి, రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహించి త్వరలో చేపట్టబోయే చలో హైదరాబాద్ సభను అత్యంత విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తీర్మానించారు. పీఆర్‌సీ సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేస్తూ, ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఐక్యంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, రాజబాబు, పీర్ల మోహన్ రావు, మోహన్ రావు, వేణు, ప్రభాకర్, రమేష్ నాయక్, గణపతి నాయక్, భోజ్య నాయక్, సురేష్, సతీష్, అనిల్, మోహన్, సత్యం, కిషన్ నాయక్, సృజన, లక్ష్మి, శశిరేఖ, భాగ్యలక్ష్మి, అశోక్ కుమార్, కృష్ణ ప్రసాద్, కమురుద్దీన్, నగేష్, పాల్గొన్నారు.



## అనాథ యువతికి అండగా ఉంటాం

**- చింతకింది కుమారస్వామి**

నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:



తల్లిదండ్రులను కోల్పోయిన శ్రావణి, అంకిత అనే ఇద్దరు యువతులను సీపీఐ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద కుమార్తె బీఈడీ పూర్తి చేయగా, చిన్న కుమార్తె డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూమి, ఇతర ఆస్తుల పంపకాల విషయంలో న్యాయం చేయాలని యువతులు కోరారు. స్పందించిన సీపీఐ నాయకుడు చింతకింది కుమారస్వామి, ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని, ఆస్తుల విషయంలో న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పనాస ప్రసాద్, చీకటి ప్రకాష్, పరికి కర్నేలు, మామిండ్ల పెద్ద ఐలయ్య, కడియాల క్రాంతికుమార్, నాగెల్లి ప్రకాష్, బొద్దుల దశరథం, జన్ను జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## సోలిపురంలో ఘనంగా ఉచిత వైద్యశిబిరం

తరిగొప్పుల, నవంబరు 4 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామంలో బుధవారం గ్రామసర్పంచ్ దండెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఘనంగా నిర్వహించారు. మెడిసిటీ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ ఘనపూర్, మేధ్చల్ హాస్పిటల్స్‌కు చెందిన వైద్యబృందం ఉచిత వైద్యసేవలు అందించారు. గ్రామానికి చెందిన వృద్ధులు, మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో హాజరై బీపీ, షుగర్, గుండె, సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసి, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ దండెం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని అవసరార్థులు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంపట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెనిమెల్లిరవి, కార్యదర్శి బానోతు విమల, వార్డుసభ్యులు, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలాన్ని కరువుమండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

దేవరుప్పుల, నవంబరు 4 ప్రభాతవార్త :

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేవరుప్పులమండలాన్ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగార రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేవరుప్పుల మండలకేంద్రంలో రెడ్డిరాజుల నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలను కాపాడేందుకు రైతులకు సాగునీరు అందించాలని, విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల పరిహారం, పత్తి, మిర్చి పంటలకు రూ.50వేలు, ఇతరపంటలకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, రేషన్‌ద్వారా ఒక్కొక్కరికి 12కిలోల బియ్యంతో పాటు 14రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరారు. కరువు నేపథ్యంలో ఉపాధి హామీ పనులను 200రోజులకు పెంచాలని, రైతుభరోసా సాయాన్ని రెట్టింపు చేయాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మండలకార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, గడ్డంయాదగిరి, కొప్పుల ఉప్పలయ్య, చింత మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

**- ఎకరానికి 50 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలి**

**- యంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి**

నవంబర్ 4 ప్రభాతవార్త, సుబేదారి:

యం సి పి ఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి డి ఆర్ ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర లో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి అన్ని మండలాలలో సహాయక చర్యలు చేపట్టాలని యంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంస రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నీనో ప్రభావితంతో దుర్భిక్ష పరిస్థితులు నెలకొని పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 812.5 మి.మీ. కాగా, కేవలం 618.7 మి.మీ. మాత్రమే నమోదైందని, 18 జిల్లాల్లోని 331కి పైగా మండలాల్లో 24 శాతం వర్షపాతం లోటు ఏర్పడగా, మొత్తం 375కు పైగా మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు అడుగంటాయని, 470 టీఎంసీల సామర్థం గల జలాశయాల్లో కేవలం 170 టీఎంసీలు మాత్రమే నీరు ఉందని,రాష్ట్రంలోని 21,500 సాగునీటి చెరువుల్లో కేవలం 550 చెరువులలో మాత్రమే నీళ్ల ఉన్నాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షలకు పైగా ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, పొట్టకొచ్చిన దశలో నీరందక, విద్యుత్ కోతలు, భూగర్భ జలాలు అడుగంట్నడ జరిగింది,పంట నష్టం, కరువు సహాయక



చర్యలకు అవసరమైన నిధులపై సమగ్ర నివేదిక రూపొందించి కేంద్రానికి పంపి, నిధులు రాబట్టేందుకు ఒత్తిడి తీసుకురావాలని,పొట్టకొచ్చిన వరి పంటను కాపాడేందుకు అత్యవసరంగా సాగునీరు అందించాలని, ఎటువంటి విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేయాలని సూచించారు.ఎకరానికి ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టులలో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని,వేసవి (రబీ) పంట సాగు చేసే పరిస్థితి లేనందున రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని,కౌలు రైతులను అధికారికంగా గుర్తించి నష్టపరిహారం అందించాలని కోరారు. విబిజి రామ్ జీ ద్వారా వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు అదనపు పని దినాలు కల్పించాలని, రేషన్ షాపుల (చౌక ధరల దుకాణాలు) ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని,కరువు వల్ల ఉపాధి కోల్పోతున్న అసంఘటిత రంగ కార్మికులకు ప్రత్యేక పథకం ద్వారా పని కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి రాజేష్ నాయక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీపురు ఓదయ్య జిల్లా కమిటీ సభ్యులు కుసం బుచ్చయ్య మహమ్మద్ ఉస్మాన్, మంద భద్రయ్య, కూతురు ఇంద్ర రెడ్డి బలుగురు ప్రభాకర్ రావు,బలుగురు, రాజేశ్వర్ రావు, గోనెల గోపాల్, నూతనకంటి బాబు, లడే కిషన్, బండారి మమత,మల్లికాంబ, స్వరూప తదితరూ లు పాల్గొన్నారు

## సమాజ సేవే లక్ష్యం.

**- ట్రస్టు ద్వారా పేదలకు సహకారం అందిస్తాం**

**- వర్ధినేని లక్ష్మణ్ రావు లలితా చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, చైర్మన్ లక్ష్మణ్ రావు**

**నుబేదారి నవంబర్ 4 ప్రభాతవార్త :** మానవ సేవే.. మాధవ సేవ అనే నినాదంతో సమాజ సేవ లక్ష్ ్యంగా ట్రస్టు స్థాపించామని వర్ధినేని లక్ష్ మణ్ రావులలితా చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, చైర్మన్ వర్ధినేని లక్ష్ మణ్ రావు పేర్కొన్నారు. హనుమకొండలోని ఎక్సైజ్ కాలనీ లోని కార్యాలయంలో బుధవారం ట్రస్టు కార్యకలాపాలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు విద్య, వైద్యం, ప్రమాదాల్లో మరణించిన వారికి ఆర్థిక సహాయం అందించడం ట్రస్టు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తాను యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ గ్రూపులో డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా 45 సంవత్సరాల సుదీర్ఘకాలం పనిచేశానని... జీవితంలో ఆర్థికంగా స్థిరపడ్డానని తెలిపారు. తమ కుటుంబానికి కూడా మంచి జీవితాన్ని అందించినట్లు పేర్కొన్నారు. గత వెయ్యేళ్ల చరిత్ర చూసినా.. రాజులు, రాజ్యాలు ఎక్కడా ఎవరూ పేదలకు పూర్తిగా చేసిందేమీ లేదు. సహాయం చేసిన వాళ్లు లేరు. ప్రజా ప్రభుత్వాలు వచ్చినప్పటికీ నిరుపేదలకు అండగా నిలవడం లేదు. బ్రిటీష్ పాలనలో మొత్తం దేశాన్ని నాశనం చేసి దోచుకుపోయారు. దేశంలో 70శాతం వరకు పేదలే జీవిస్తున్నారు. స్వాతంత్రం వచ్చాక యువతరం బాగా చదువుకుంటూ ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్నారు. మంచి జీవితం గడుపుతున్నారు. సమాజంలోని పేద కుటుంబాల నుంచి వచ్చే యువతరం కూడా బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలి అని ఆయన ఆకాంక్షి ంచారు. తమ ట్రస్టు ద్వారా పేదలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో సమాజ సేవ లక్ష ్యంగా ట్రస్టు స్థాపించామని ప్రకటించారు. ప్రతిఒక్కరూ తమకు సహకరించాలని లక్ష్ మణ్ రావు విజ్ఞప్తి చేశారు.

**- నిబద్ధత, క్రమశిక్షణకు మారుపేరు లక్ష్మణ్ రావు**

**- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు**

నా కుటుంబానికి ఎంతో చేశా.. సమాజానికి సేవ చేయాలి అనే ఆలోచనతో ట్రస్టు స్థాపించిన లక్ష్ మణ్ రావు ఆశయం నెరవేరాలని గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు వేముల నాగరాజు ఆకాంక్షి ంచారు. లక్ష్ మణ్ రావు ఇన్సూరెన్స్‌లో 45 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం అసాధారణం. ఒకే సంస్థలో అనేక కష్టనష్టాలు ఓర్చుకుని.. లక్ష్యాలు సైతం చేరుకుని సంతోకరమైన క్షణాలు కూడా గడపడం.. సుదీర్ఘ కాలం ఒకే సంస్థలో పనిచేయడం అనేది ఆయన మంచితనానికి, క్రమశిక్షణకు నిదర్శనం. ఆరు నెలలు పనిచేయగానే 5వేల వేతనం పెరుగుతుందని.. అనేక సంస్థలు మారుతున్న ఈ రోజుల్లో ఒకే సంస్థలో పనిచేయడం లక్ష్ మణ్ రావు గొప్పతనం. సుదీర్ఘ కాలంగా లక్ష్ మణ్ రావు ఇన్సూరెన్స్ రంగంలో పనిచేసిన అనుభవం, ఆయన క్రమశిక్షణ ఆయన స్థాపించిన ట్రస్టు నడిపేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ట్రస్టు లక్ష్యాలు చేరుకునేందుకు ఎలాంటి ఒత్తిడిలకు గురి కావొద్దని నాగరాజు సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా లొంగకుండా అవసరార్థులకు మాత్రమే ట్రస్టు సేవలు అందించాలని కోరారు. నిజమైన అవసరార్థులను ఎట్టి పరిస్థితుల్లో విస్మరించవద్దని.. వారికి సహాయ సహకారాలు



అందించేందుకు అవసరమైతే ఆంక్షలు సడలించుకోవాలని సూచించారు. సమాజానికి, ఆపదలో ఉన్న వారికి సేవ చేయాలని లక్ష ్యంతో ముందుకు వచ్చిన లక్ష్ మణ్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఆయన ప్రారంభించిన ఈ సంస్థ లక్ష్యాలు చేరుకోవాలని.. భవిష్యత్‌లోనూ ట్రస్టు ద్వారా నిరుపేదలకు, అవసరార్థులకు నిరంతరాయంగా సేవలు కొనసాగాలని నాగరాజు ఆకాంక్షించారు.

**- రిటైర్‌మెంట్ ఇచ్చినా.. ఆక్టివ్ ఏజెంట్‌గా పోటీ..**

లక్ష్ మణ్ రావు కు ఇన్సూరెన్స్ కంపెనీలో రిటైర్‌మెంట్ ఇచ్చినప్పటికీ తను ఏజెంట్‌గా పనిచేస్తూ ప్రస్తుత యువ ఏజెంట్లకు సైతం పోటీ ఇస్తున్నారని అన్నారు. లక్ష్ మణ్ రావు తను పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి పనిచేస్తారని.. ఆ లక్ష్యం చేరుకునే లోపే మరో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళుతారని గుర్తు చేశారు. లక్ష్ మణ్ రావు జీవితంలో ఎదగడమే కాకుండా తన వద్ద పనిచేసిన వారు కూడా స్థిరపడేందుకు తన అమూల్యమైన సలహాలు, సూచనలు చేస్తూ ముందుకు తీసుకెళతారని కొనియాడారు. యువ ఏజెంట్లకు ప్రోత్సాహం అందిస్తారని అన్నారు. ట్రస్టు ఏర్పాటు చేయడం అనేది లక్ష్ మణ్ రావు కల అని.. మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సంస్థ సక్సెస్ కావాలని.. అవసరార్థులకు సహాయం అందించి లక్ష్యం చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. లక్ష్ మణ్ రావు సాధారణ వ్యక్తి కాదు.. ఆయన వయస్సుకు, ఆయన చేసే పనికి సంబంధం లేదు. ఇన్సూరెన్స్ సంస్థలో రిటైర్‌మెంట్ అయినా ఏజెంట్‌గా చేరి లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేయడం లక్ష్ మణ్ రావు గొప్పతనం అని అన్నారు. తను లక్ష్యం చేరుకోగానే రిలాక్స్ కాకుండా తరువాత చేయాల్సిన పనిలో నిమగ్నం కావడం ఆయన సక్సెస్‌కు నిదర్శనం అని గుర్తు చేశారు. లక్ష్ మణ్ రావు మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా నిజమైన అవసరార్థులకు సహాయం అందేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు. అర్హులకు సకాలంలో సహాయం చేయడం వారికి మరో జీవితం ఇచ్చినట్లేనని.. సమాజంలో సంస్థకు మంచి గుర్తింపు వచ్చేలా కార్యకలాపాలు కొనసాగాలని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ డీఎం సంతోష్, ఏడీఎం సందీప్ లు కోరారు.సమాజ సేవే లక్ష్యంగా ట్రస్టు స్థాపించిన లక్ష్మణ్ రావు ను పలువురు అభినందించారు. ఆయన ఉన్నతమైన ఆశయం నెరవేరాలని, ట్రస్టు ద్వారా అవసరార్థులకు సహాయం అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కాకులమర్రి ప్రవీణ్, ఉపాధ్యక్షులు బొయినపల్లి ప్రభాకర్ రావు, లక్షన్ రావు, అశోక్ రావు, అవినాష్, దేవేందర్ రావు, రవీందర్ రావు, డాక్టర్ ఎర్రబెల్లి పట్టాభిరామారావుడాక్టర్ సృజన, ఎర్రబెల్లి దిలీప్ రావు, తంగెడ వేణుగోపాల్ రావు, లక్ష్మన్ రావు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబురాలు2026

**పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క**

**నవంబరు 12 నుంచి పాఠశాల స్థాయి పోటీలు**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త నవంబర్ 4:**

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చెకుముకి సైన్స్ సంబురాలు-2026' పోస్టర్‌ను రాష్ట్ర మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ఉల్లాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణబాబు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంబురాల నిర్వహణ వివరాలను వెల్లడించారు. నవంబరు 12న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 29న జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిసెంబరు 12, 13 తేదీల్లో మేడ్చల్‌లోని సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో రాష్ట్ర స్థాయి సైన్స్



సంబురాలు జరగనున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా సైన్స్ ప్రదర్శనలు, సైన్స్ మ్యాజిక్ షో, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, సైన్స్ కార్నివాల్ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఉద్యోగుల సేవల నిర్వహణకు ఈహెచ్ఆర్ఎంఎస్

**కొత్త విధానంపై అధికారులకు అవగాహన, శిక్షణ**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు రికార్డులు, వ్యక్తిగత వివరాలు, సేవా సంబంధిత కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రవేశపెడుతున్న నూతన ఈహెచ్ఆర్ఎంఎస్ విధానంపై బుధవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఖజానా,లెక్కల శాఖ సంచాలకులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ప్రస్తుతం అమల్లో ఉన్న హెచ్ఆర్ఎంఎస్ విధానం స్థానంలో ప్రవేశపెడుతున్న నూతన సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగుల వ్యక్తిగత, సర్వీసు వివరాల నమోదు, పరిపాలనా ప్రక్రియలు,సాఫ్ట్‌వేర్ వినియోగం, అందుబాటులో ఉన్న సదుపాయాలపై అధికారులు,సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. డి.టి.ఓ. సయ్యద్ ఖాలీద్ హుస్సేన్, పి.ఏ.ఓ. తులసీదాస్,ఉప కోశాధికారి ప్రకాశ్ రెడ్డి శిక్షణ కార్యక్రమానికి నాయకత్వం వహించి, నూతన విధానం అమలుపై వివరించారు.ఈ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు,డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డీడీఓలు),వారి కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు. అన్ని శాఖల్లో నూతన విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ విధానం ద్వారా ఉద్యోగుల సేవా సంబంధిత కార్యకలాపాలు వేగంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.

# ఉపాధి, జల సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి

**గ్రామీణ మౌలిక వసతుల పనుల పురోగతిని పర్యవేక్షించాలి**

**పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త నవంబర్ 4:**





గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, జల సంరక్షణ పనులకు ప్రాధాన్యమివ్వాలని పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ సూచించారు. గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాల పురోగతిని నిరంతరం పరిశీలించాలని అధికారులను సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె ఉపాధి పనులు, కూలీల హాజరు, జాబ్‌కార్డుల జారీ, మేట్ల శిక్షణ, జలసిరి పనులు, గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాలపై సమీక్షి ంచారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్‌రావు పాల్గొన్నారు. నవంబర్ 3 నాటి నివేదిక ప్రకారం రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలకు గాను 12,280 పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించినట్లు కమిషనర్ తెలిపారు. ఆ రోజు 5,02,697 మంది కూలీలు పనులకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఇంకా పనులు ప్రారంభించని పంచాయతీలపై దృష్టి సారించి, ఉపాధి కోరే కూలీలకు పనులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జాబ్‌కార్డుల జారీలో పెండింగ్ అంశాలను పరిష్కరించడంతోపాటు కూలీల హాజరు, పనిదినాల నమోదును పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జలసిరి కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 55,133 పనులు ప్రారంభించగా, 14,121 పూర్తయ్యాయని తెలిపారు. వ్యవసాయ కుంటలు, ఊటకుంటలు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాల పూర్తిపై దృష్టి సారించాలని సూచించారు. పశుగ్రాస సాగు, పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేసేలా పురోగతిని పర్యవేకించాలని సూచించారు. ములుగు జిల్లాలో 171 గ్రామ పంచాయతీలకు గాను 162 చోట్ల ఉపాధి పనులు ప్రారంభించామని, నవంబర్ 3న 7,465 మంది కూలీలు హాజరయ్యారని అదనపు కలెక్టర్ ఎం. సంపత్‌రావు వివరించారు. పనులు ప్రారంభమైన పంచాయతీల్లో కూలీల సగటు హాజరు 46గా ఉందని, ఇది రాష్ట్ర సగటు 41 కంటే ఎక్కువని తెలిపారు. దీనిపై కమిషనర్ జిల్లా అధికారులను అభినందించారు. జిల్లాలో వ్యవసాయ కుంటల పనులతోపాటు నవంబర్ 19 నాటికి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాల్సిన 254 నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,డీఆర్‌డీఓ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళల జోలికొస్తే కఠిన చర్యలు తప్పవు!

**పోక్సో చట్టంపై బుస్సాపూర్‌లో పోలీసుల అవగాహన సదస్సు**

**మహిళలు, బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత**

**వేధింపులకు పాల్పడితే ఉపేక్షించేది లేదు:**

**పసర సీ.ఐ .దయాకర్, ఎస్. ఐ. ఎస్. కె. తాజుద్దీన్**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త:**



మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని పస్రా సీఐ పత్తిపాక దయాకర్, ఎస్సై ఎస్.కె. తాజుద్దీన్ హెచ్చరించారు. తెలంగాణ డీజీపీ ఆదేశాలు, ములుగు జిల్లా ఎస్పీ కేకేన్ సుధీర్ రామనాథన్ సూచనల మేరకు బుధవారం రాత్రి 7 గంటల సమయంలో బుస్సాపూర్ గ్రామంలో పోక్సో చట్టం, మహిళల భద్రతపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ దయాకర్ మాట్లాడుతూ.. మహిళలు, బాలికల భద్రత పోలీసుల ప్రథమ కర్తవ్యమని, వారిని వేధించే ఆకతాయిలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ.. 18 ఏళ్లలోపు బాలబాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం2012 ప్రకారం శిక్షలు తప్పవని, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా వేధించడం, అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు పంపడం కూడా నేరమని వివరించారు.వేధింపులకు గురైన మహిళలు, బాలికలు భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం 112, మహిళల కోసం 181, బాలల రక్షణకు 1098 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. మహిళల రక్షణకు షీ టీమ్స్ నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ములుగు వార్త

# వాడబలిజలందరూ ఐక్యంగా ఉండాలి

**రాజకీయాల్లో రాణించాలి**

**సంఘ అభివృద్ధికి పాటుపడాలి: గార ఆనంద్**



**మంగపేట నవంబర్4, ప్రభాతవార్త:**

మంగపేట మండలంలో బుధవారం జరిగిన వాడ బలిజ సేవా సంఘం సమావేశానికి ముఖ్య అధితిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనంద్ ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనంద్ మాట్లాడుతూ వాడబలిజ కులస్తు లందరూ ఐక్యమత్యంగా ఉండి సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు అలాగే సమాజంలో వెనుకబాటుగా ఉన్న వాడ బలిజలందరూ వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మర్యాదపూర్వకంగా మంగపేట నూతన ఎస్సైని కలిసిన వాడ బలిజ నాయకులు. వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో బుధవారం ములుగు జిల్లా మంగపేట నూతన ఎస్సై బి మధుకర్ ని కలవడం జరిగింది. అనంతరం వారిని శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం మండల అధ్యక్షులు గౌరారపు రాంప్రసాద్ మండల కార్యదర్శి తోట తిరుపతి రాష్ట్ర సభ్యులు గార సాంబశివరావు ములుగు జిల్లా అధికార ప్రతినిధి కలాల రాంబాబు, జిల్లా సభ్యుడు పాణ్యం నరసింహారావు, పానం మదనయ్య, అన్నారపు శివ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో వైభవంగా ప్రారంభమైన మాలాధారణ కార్యక్రమం

**కేరళ తంత్రీచే స్వాములకు మాల ధారణ**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 4:**

మండల కేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో బుధవారం అత్యంత వైభవంగా మాలాధారణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కేరళ తంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణన్ పొట్టి మరియు ఆనంద్ పాండే ఆధ్వర్యంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకాలు నిర్వహించి అయ్యప్ప స్వాముల శరణు ఘోషల నడుమ అంగరంగ వైభవంగా కేరళ తంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ్ పొట్టి చేతుల మీదుగా స్వాములకు మాలాధారణ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వివిధ మండలాల గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు .



# గెజిట్ దిశగా రామచంద్రపురం భూములు..

**అభ్యంతరాల స్వీకరణ పూర్తి!**

**10,600 ఎకరాలు.. 5,500 మంది రైతులు..**

**60 రోజుల గడువు ముగియడంతో తదుపరి ప్రక్రియకు అధికారుల సన్నద్ధం..**

**గెజిట్ నోటిఫికేషన్ అనంతరం పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ..**



**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపురం భూముల వ్యవహారంలో కీలక ఘట్టం పూర్తయింది. ఏళ్లుగా భూముల హక్కులు, రికార్డులకు సంబంధించి కొనసాగుతున్న ప్రక్రియలో మరో ముందడుగు పడింది. మల్లంపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామ శివారులో ఉన్న భూములకు సంబంధించి అధికారులు చేపట్టిన అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియకు తెరపడింది. భూములపై అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు విధించిన 60 రోజుల గడువు నవంబర్ 4తో ముగిసింది. ఈ భూముల పరిధి సుమారు 10,600 ఎకరాలు కాగా, దాదాపు 5,500 మంది రైతులకు సంబంధించిన వ్యవహారం కావడంతో ఈ ప్రక్రియకు ప్రాధాన్యత సంతరించుకుంది.

**అభ్యంతరాల స్వీకరణ పూర్తి....**

రామచంద్రపురం గ్రామ శివారులోని భూములకు సంబంధించి అధికారులు సెప్టెంబర్ 5న నోటీసులు జారీ చేశారు. భూముల వివరాలు, రికార్డులకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఈ మేరకు 60 రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరించారు. రైతులు, భూముల హక్కుదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించారు. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి భూముల వివరాలను పరిశీలించినట్లు అధికారులు వెల్లడించారు. అందిన అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించాల్సిన సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ నవంబర్ 4తో ముగియడంతో తదుపరి కార్యాచరణకు అధికారులు సిద్ధమవుతున్నారు.

**గెజిట్ కోసం ఎదురుచూపులు..**

అభ్యంతరాల స్వీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తికావడంతో ఇప్పుడు రైతుల దృష్టి గెజిట్ నోటిఫికేషన్‌పై పడింది. సీసీఎల్‌ఏ నుంచి వారం రోజుల్లోగా గెజిట్ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. గెజిట్ ప్రచురితమైన అనంతరం దానిని గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రదర్శించనున్నారు. తద్వారా భూములకు సంబంధించిన వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. గెజిట్ ప్రక్రియలో నిర్దేశించిన తదుపరి అభ్యంతరాల పరిశీలన పూర్తయి, తుది గెజిట్ విడుదలైన అనంతరం పట్టాల పంపిణీకి మార్గం సుగమం కానుంది.

**పాస్‌పుస్తకాల పంపిణీకి సన్నాహాలు..**

గెజిట్ నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అర్హులైన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సుమారు 10,600 ఎకరాలకు సంబంధించి 5,500 మంది రైతులకు ఈ ప్రక్రియ ప్రయోజనం చేకూరనుంది. భూముల వివరాలపై స్పష్టత రావడంతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకాలు చేతికి అందితే తమ భూముల హక్కులకు సంబంధించి ఇబ్బందులు తొలగుతాయని రైతులు ఆశిస్తున్నారు. ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి అర్హులైన రైతులకు పాస్‌పుస్తకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్వే శాఖ ఏడీ కిషన్ ప్రసాద్, తహసీల్దార్ విజయభాస్కర్, ఇన్‌చార్జి డీఐఎస్ గుణవంతరావు తెలిపారు.

ఏటూర్‌నాగారం వార్త

# పాపయ్య పల్లిలోపదిహేను వందల మొక్కలకు సమాధి!

**ఆధారాలు మాయం చేయాలని పూడ్చివేశారా.?**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

పాపయ్యపల్లి పల్లె ప్రకృతి వనంలో నీళ్లు లేక పదిహేను వందల మొక్కలు ఎండిపోతున్నాయని ఈ నెల 1వ తేదీన వార్త వచ్చింది. ఆ వార్తకు భయపడి మొక్కలను కాపాడాల్సిన వారే మొక్కలను పూడ్చివేసి ఆధారాలు మాయం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం ఉదయం తీసిన ఫోటోల్లో అదే స్థలం చదునుగా ఉంది. మొక్కలు లేవు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయకుండా ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్ తో మొక్కల మీద మట్టి కప్పి పూడ్చివేశారు. మట్టిలో కూరుకుపోయిన నర్సరీ కవర్లు ఇంకా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**ఇది నిరక్ష ్యం కాదు.. కావాలని చేసిన విధ్వంసం..?**

మొక్కలు ఎండిపోతే నీళ్లు పోయాలి. అది వదిలేసి వార్త వచ్చిందని ట్రాక్టర్ తో పూడ్చివేయాలని ఆదేశం ఇచ్చింది ఎవరు? పాలకవర్గం కనుసన్నల్లోనే ఈ పని జరిగిందా? ఉపాధి హామీ ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఏం చేస్తున్నారు(ప్రకృతి వనం, నర్సరీ సంరక్షణ బాధ్యత వీరిదే. బోరు, మోటారు, ట్యాంకర్ ఉండి కూడా నీళ్లు పోయని వీరు, చివరకు ఆధారాలు లేకుండా చేయడానికి మొక్కలకు సమాధి చేశారా?మండల అధికారులు కూడా చూసీ చూడనట్లు వదిలేయడం వెనుక ఏముంది? పాపయ్యపల్లిలో సమాధి అయిన పదిహేను వందల మొక్కలకు బాధ్యులైన పాలకవర్గం, ఈజీఎస్ ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్ పై జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఈవోను, ఇన్స్పెక్టర్ ను సన్మానించిన జర్నలిస్టులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

మండలం పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఇమ్మడి భాస్కర్ తోపాటు ఆలయ ఇన్స్పెక్టర్ అనిల్ ను బుధవారం వెంకటాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఓద్దుల మురళి ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు ప్రత్యేకంగా కలిశారు. రామప్ప దేవాలయ అభివృద్ధికి పాటుపడుతున్న ఆలయ కార్యనిర్వానాధికారి భాస్కర్ తోపాటు ఇన్స్పెక్టర్ అనిల్ ను జర్నలిస్టులు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయం లో వందల సంవత్సరాలుగా శ్రీ రామలింగేశ్వర స్వామికి సోమసూత్రం మూసుకుపోవడంతో అభిషేకల సమయం కుదింపుతో ఇబ్బంది పడుతున్న భక్తులను గమనించి తన సాయి శక్తుల కృషి చేసి సోమ సూత్రాన్ని పునరుద్దించడంలో ముందు ఉండడంతో పాటు దేవాలయ ఆవరణలో భక్తులకు పలు సౌకర్యాలు కల్పించడంలో అత్యంత కృషి చేస్తున్నారని జర్నలిస్టులు పేర్కొన్నారు. రామప్ప దేవాలయ అభివృద్ధి సంక్షేమం కోసం ఈవో తన వంతుగా పూర్తి సహకారం



అందించాలని జర్నలిస్టు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ జర్నలిస్టులు బేతి సతీష్ యాదవ్, పిల్లలమర్రి శివ, గోరంటాల విజయ్ కుమార్, దండపెల్లి సారంగం గౌడ్, పిల్లలమర్రి రాము, గునీగంటి హరీష్, భానోత్ యోగి, తోపాటు పూజారులు హరీష్ శర్మ,ఉమాశంకర్, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామప్ప హుండీ ఆదాయం 8. లక్షల 73 వేలు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

మండలం లోని పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ హుండి ఆదాయం 8 73 570 వేలు వచ్చినట్లు ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ తెలిపారు. గత 6 నెలల కాలానికి ఈ ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ సమక్షంలో రెవెన్యూ పోలిస్ అధికారుల పర్యవేక్షణలో హుండీలను లెక్కించగా రాజరాజేశ్వర సేవసమితి సభ్యులు లెక్కింపు లో పాల్గొన్నారు.

# ఖమ్మం ఖిల్లా రోప్‌వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రోప్‌వే సేవలను ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలి**

**రోప్‌వేకు అనుబంధంగా మౌలిక వసతుల కల్పనకు పక్కా ప్రణాళిక**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**

ఖమ్మం ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులను నిర్ణీత కాలపరిమితి లోగా పూర్తి చేసి, ప్రజలకు త్వరి తగతిన రోప్‌వే సేవలను అందుబాటులోకి తీసు కురావాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కె టింగ్, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఖమ్మం ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనుల పురోగతిపై రోప్‌వే నిర్మాణ సంస్థ సీఈఓ రంజిత్ పరకాసి హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాధాన్యతను, పర్యాటక ఆకర్షణను దృష్టిలో ఉంచుకుని రోప్‌వే ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా నిర్దేశించిన గడువుకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. రోప్‌వే ప్రారంభమైన అనంతరం పర్యాటకులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. రోప్‌వేకు అనుసంధానంగా అప్రోచ్ రోడ్డు, వాహనాల పార్కింగ్ సదుపాయాలు, ఇతర మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా సందర్శకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రోప్‌వే నిర్వహణకు అవసరమైన భద్రతా



ప్రమాణాలు, సాంకేతిక తనిఖీలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వే అందుబాటులోకి వస్తే ఖమ్మం జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం ఖిల్లాకు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరిగేలా, సందర్శకులకు మెరుగైన అనుభూతి కలిగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసి రోప్‌వే సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని మంత్రి స్పష్టం చేశారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన టీజేపు నాయకులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలం లోని జవహర్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాయల్ గోపి ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని అందించి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ములుగు జిల్లా కమిటీ. జిల్లా కమిటీ తరపున ఆయన కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ ములుగు జిల్లా అధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎసగందుల కొమురయ్య, ఉపాధ్యక్షుడు చల్లగురుగుల రాజు, కోశాధికారి సంగ రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గట్టు ప్రశాంత్, సభ్యులు పెండెం భిక్షపతి, కోల కోటి పాల్గొన్నారు.



# ఫార్మసిస్టుల సేవలు ఆరోగ్య రంగానికి ఎంతో కీలకం

**ఎడ్యుకేషన్ కేయు నవంబర్ 4 ప్రభాతవార్త:**

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫార్మసీ మహబూబాబాద్ లో ఓరియంటేషన్ ప్రోగ్రాం వేడుకలను ఘనంగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ ఫార్మసిటికల్ సైన్స్ అధ్యాపకులు ఆచార్య గాదే సమ్మయ్య హాజరై మాట్లాడుతూ ఫార్మసిస్టుల ప్రాధాన్యత, ప్రజారోగ్య పరిరక్షణలో వారి పాత్ర, ఔషధాల నాణ్యత, సురక్షి తమైన ఔషధ వినియోగం, ఔషధ పరిశోధనల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఫార్మసిస్టులు కేవలం ఔషధాలను అందించే వారే కాకుండా, రోగులకు సరైన ఔషధాల వినియోగంపై మార్గదర్శనం చేస్తూ ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర




పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, సునీత అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు

**- కమలాపూర్‌లో బిఆర్ఎస్ ఫైర్..**

**కమలాపూర్ ప్రభాతవార్త:** కమలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు.కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తన పదవీకాలం ముగుస్తుందనే తొందరతో ఎమ్మెల్యే లేకుండానే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని చూస్తున్నారని, ఎమ్మెల్యే రెండు రోజుల్లో ప్రారంభిస్తానని చెప్పినా వినకుండా హడావుడి చేస్తున్నారని విమర్శించారు.రైతుబంధు, రైతుబీమా, పంట నష్టపరిహారం, సాగునీరు, విద్యుత్, కమలాపూర్ చెరువు వంటి సమస్యలపై కాంగ్రెస్ నాయకులు గత రెండు మూడేళ్లుగా ఏ ఒక్క పోరాటం చేశారో ఆధారాలతో చూపించాలని సవాల్ చేశారు.రైతుల కోసం ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే నాయకుడు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని, అలాంటి నాయకుడి గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేవలం హుజురాబాద్ నియోజకవర్గానికే పరిమితం కాకుండా రాష్ట్రస్థాయిలో రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోరాటం చేస్తున్నారని, ప్రతిరోజూ ప్రజలకు



అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ నేతలకు గ్రూపు తగాదాలే తప్ప ప్రజా సమస్యలు పట్టవని, రైతు ప్రేమ మాటల్లో కాదు చేతల్లో చూపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, సత్యనారాయణ రావు, మాజీ జడ్పీటీసీ నవీన్, లక్ష్మ ణ్ రావు, సర్పంచులు, కెడిసిసి డైరెక్టర్ కృష్ణప్రసాద్, ఫోరమ్ అధ్యక్షుడు రాజేష్, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అశోక్, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు శ్రవణ్, పుల్ల శ్రీను, శ్రీకాంత్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ఎల్కతుర్తి నవంబర్ 4 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పలు గ్రామాలలో బుధవారం ఐకేపీ ఎల్ ఎస్.సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుక్కిన సంతాజి, ఎల్ ఎస్ సి ఎస్ చైర్మన్ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ,ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఏవో రాజు కూమార్ ,ఐకెపి ఎపిఎం కవిత అంబాల శ్రీకాంత్ శనిగరపు వెంకటేశ్ ఇంగె శ్రీకాంత్



ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన ఓరుగల్లు క్రీడాకారులు

**- అభినందించిన ఎమ్మెల్యే నాయిని**

**నవంబర్ 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:**

హైదరాబాద్‌లోని అంబర్‌పేట క్రీడా మైదానంలో నవంబర్ 1, 2026న నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్18 బాలబాలికల టెన్నికాయిట్ పోటీల్లో ఓరుగల్లు క్రీడాకారులు విజయకేతనం ఎగురవేశారు. ఈ పోటీల్లో వరంగల్‌కు చెందిన బాలురు మొదటి స్థానం నుంచి ఎనిమిదో స్థానం వరకు, బాలికలు ఐదో స్థానం నుంచి ఎనిమిదో స్థానం వరకు ప్రతిభ కనబరిచి విజయం సాధించారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారులు బుధవారం హనుమకొండలోని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల నవంబర్ 17 నుంచి 20వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. క్రీడల్లో రాణించే యువతకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు వెళ్లనున్న క్రీడాకారులు..బాలురు: యశ్వంత్, వంశీకృష్ణ, సమంత, పునీత్, ఆకాష్, శ్రవణ్, సాంబశివ, సుచిత్.బాలికలు: జి. నవ్య, బి. జ్యోతి, టి. అక్షయ, పి. ప్రవీణ.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీమాన్,రాజాలి , కాంగ్రెస్ నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, రాష్ట్ర కోశాధికారి అలువాల రాజకుమార్, వరంగల్ జిల్లా టెన్నికాయిట్ ప్రధాన కార్యదర్శి గోకారపు శ్యాంకుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి జహూర్, పీడీ ప్రభావతి, పీఈటీ వెన్నెల తదితరులు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.




# కాజీపేట సోమిడి లో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

**కాజీపేట్ మండలం(ప్రభాతవార్త) నవంబర్ 04:**



కాజీపేట పట్టణంలోని సోమిడి 62వ డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీ స్మశాన వాటిక అభివృద్ధి పనులకోసంరూ.17లక్షలవ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వరంగల్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, నాయిని. రాజేందర్‌రెడ్డి,జక్కుల.రవీందర్ యాదవ్ 62వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ తో కలిసి ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరంఎమ్మెల్యే,నాయిని.రాజేందర్,రెడ్డిమాట్లాడుతూ,గత పది సంవత్సరాలుగా కాజీపేట ప్రాంతంలో జరగని అనేక అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ హయాంలో వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.కాజీపేట నుంచి సోమిడి బొడ్రాయి వరకు సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల వంటి మౌలికసదుపాయాలపనులువేగంగాపూర్తిచేయబడ్డాయి అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో 62వడివిజన్‌లోమరిన్నిఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీఇచ్చారు.అదేవిధంగా అక్కడ ఉన్న ఎస్ఎస్ఎస్ కాంప్లెక్స్‌కు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలోనే అనుమతులుమంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదేపదే బురద జల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని,ప్రజలునిజానిజాలను గుర్తించాలనివిజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలోమెరుగు. రాజయ్య, మాజీపిఏసిఎస్, డైరెక్టర్, మాజీకార్పొరేటర్, సుంచు అశోక్, సీనియర్, కాంగ్రెస్, నాయకులు మాచర్ల. జయాకర్, మంతుర్తి. బొండ్యాలు, శివరాం, ఎం.వి.నమతారాజు, కుమ్మరి. రవికుమార్, కుమ్మరి. నాగరాజు, కుమ్మరి. స్వామి, కుమ్మరి. రాజయ్య, కుమ్మరిజేజ ారావు, తిప్పెరపు. మల్లేష్, ఎండి. రహమతుల్లా, కుమ్మరి. రాజారత్నం, కుమ్మరి. నీ లమ్మ, కుమ్మరి. లక్ష్మీ కాంగ్రెస్, కార్యకర్తలు, మహిళాసోదరీమణులు, యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వేలేరు గ్రామపంచాయతీ పరిధిలోని రేషన్ షాపుల ఆకస్మికంగా తనిఖీ

**- సర్పంచ్ "బిల్లా యాదగిరి"**

**వేలేరు నవంబర్ 4 ప్రభాతవార్త:**



ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు రేషన్ షాపులు ఉన్నాయి, ఈ రేషన్ షాపుల ద్వారా 2250 కార్డులకు ప్రభుత్వం సన్న బియ్యం అందివ్వడం జరుగుతుంది. తరుగు పేరుతో బియ్యం పంపిణీలో తక్కువ బియ్యాన్ని ఇవ్వకూడదు. బియ్యం షాపు శుభ్రంగా ఉంచుకోవాలని ,ప్రతి ఒక్కరికి బియ్యం అందే విధంగా రేషన్ డీలర్లు చర్యలు తీసుకోవాలని, తూనికలు, కొలతలలో తేడా ఉన్న, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగిన సంబంధిత డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో జి పి కార్యదర్శి విజయ, వార్డు సభ్యులు లక్ష్మీ నారాయణ, సునీల్ తదితరులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్లో అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం

**రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 4:**

గట్టికల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్షయ ఫౌండేషన్ సంస్థ వారు ఈరోజు నుండి పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం కొరకు ప్రతిరోజు ఉదయం 9:30 గంటలకు మెనూ ప్రకారం టిఫిన్స్ అందజేయడం జరుగుచున్నది. కాబట్టి ఇట్టి కార్యక్రమాన్ని గౌరవ స్థానిక సర్పంచ్ చెవ్వ హేమలత కాశీనాథం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్ మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్, నమ్రత మేడం. విద్యార్థుల తల్లిదండ్రులు ఇ ట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. మన ఊరు మనబడి మన బాధ్యత అనే నినాదంతో ప్రతి ఒక్క విద్యావంతులు, గౌరవ గ్రామ పెద్దలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామస్థాయి ఉద్యోగస్తులు ,ప్రతి ఒక్కరు కూడా మన యొక్క కుటుంబాన్ని ఏ విధంగానైతే బాధ్యతగా చూసుకుంటున్నామో అదేవిధంగా మనబడి ని కూడా కాపాడుకోవాల్సిన



బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఆధారపడి ఉన్నది. కాబట్టి దయచేసి అందరూ కూడా సహకరించి మన యొక్క ప్రభుత్వ పాఠశాల లో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మన యొక్క ప్రభుత్వ పాఠశాలలో చేర్పించ వలసిందిగా గ్రామ సర్పంచ్ చెవ్వ హేమలత కాశినాదం తెలియజేశారు.

# బీఆర్ఎస్‌కు గట్టి ఎదురు దెబ్బ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 4:**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలం బుర్హనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 20 కుటుంబాలు గ్రామ సర్పంచ్ సూదులు ఉమాదేవి గారి ఆధ్వర్యంలో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో ఆమె చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్



పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్**

**వరంగల్ సిటీ నవంబర్ 4 ప్రభాతవార్త:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మర్రి యాదవ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 15 వేల మంది పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ పూర్తికాగా, ఇందులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 8,760 మంది పట్టభద్రులను నమోదు చేయించడం జరిగిందని తెలిపారు. అర్హులైన పట్టభద్రులను కూడా త్వరితగతిన నమోదు చేయించాలని అన్నారు. అనంతరం బీఎల్ఓల ద్వారా వెరిఫికేషన్



పూర్తయ్యేలా చూడటంతో పాటు, నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తు ఓటరుగా మారే వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా పర్యవేక్షించాలని సూచించారు.పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరువును అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలం

**- ఎంసీపీఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**వరంగల్ సిటీ నవంబర్ 4 ప్రభాతవార్త:**

కరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి శాస్త్రీయంగా అంచనా వేయకుండా తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నారని, తక్షణమే వరంగల్ జిల్లా మొత్తాన్ని అధిక కరువు ప్రాంతంగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. కేంద్రం రాష్ట్రానికి 50 వేల కోట్ల కరువు నిధిని ఇవ్వాలని కోరారు.బుదవారం ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుంచి ర్యాలీ నిర్వహించి, వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో కేవలం 8 మండలాలని మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించి మిగతా ఐదు ప్రకటించకపోవడం అన్యాయం అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి రైతులు వేసిన పంటలన్నీ ఎండిపోయి దిగుబడి తగ్గి, ఉపాధి పనులు తగ్గిపోయి వ్యవసాయ కూలీలు కార్మికులు పనుల కోసం ఎదురు చూస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో యంత్రాంగం సరిగా అంచనా వేయడంలో వైఫల్యం చెందిందన్నారు. జిల్లాలోని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు తక్షణమే వరంగల్ జిల్లా అధిక కరువు ప్రాంతంగా ప్రకటించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. తక్షణమే కరెంటు కోతలను నివారించి రైతులకు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. 14 రకాల నిత్యవసర వస్తువులను పేదలందరికీ ఉచితంగా అందించాలన్నారు. కరువుతో పంటలు కోల్పోయిన రైతాంగానికి పత్తి మిర్చి ఎకరాకు 50,000 మొక్కజొన్న వరి పంటలకు ఎకరాకు 30 వేలు ఇతర పంటలకు 20వేల



చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తాల చందర్ రావు, గోనె కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు తీవ్రత ఉన్నప్పటికీ చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు తక్షణమే 200 రోజుల పని దినాలు కల్పించి 400 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ ప్రతినిధి బృందం జిల్లా డిఆర్ఓ విజయలక్ష్మి ద్వారా ప్రభుత్వానికి డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు సింగతి సాంబయ్య నర్ర ప్రతాప్ వంగల రాగసుధ కనకం సంధ్య నాగెల్లి కొమురయ్య సింగతి మల్లికార్జున్ సుంచు జగదీశ్వర్ బలుసుకూరి నరసయ్య గణిపాక ఓదెలు మహమ్మద్ ఇస్మాయిల్ ఐతం నాగేష్ మాలి ప్రభాకర్ నరసయ్య గూడ సురేష్ ఉడుత గణేష్ లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.




## హెచ్చరిక బోర్డు కు బదులు పుర్రెల దండ

**వరంగల్ సిటీ నవంబర్ 4 ప్రభాతవార్త:**



వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి మామునూర్ గ్రామంలో ప్రమాదాల నివారణకు అధికారులు డివైడర్లను ఏర్పాటు చేశారు. కానీ ఎవరో డివైడర్ లకు పుర్రెల దండను వేశారు. అయితే మామునూర్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన డివైడర్ ను పెద్ద పెద్ద వాహనాల నుంచి టూ వీలర్ వరకు రాత్రి,పగలు అంటూ తేడా లేకుండా డి కొనడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.దానిని గమనించిన వారు పుర్రెల దండ వేసి ఉండొచ్చని భావిస్తున్నారు. డివైడర్ కు ముందు భాగంలో పుర్రెల(ప్లాస్టిక్)దండను వేయడం పై చర్చకు దారితీసింది. అక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వ అధికారులు ప్రమాదాలు నివారణ కు ఏలాంటి ప్రయాత్నాలు చేయకపోవడం తో ఎవరో డివైడర్ కు పుర్రెలతో కూడిన దండను వేశారని సోషల్ మీడియా లో పుర్రెల దండ ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి.

## గీసుగొండ ఎంపీడీఓ ఆధ్వర్యంలో సెమీ స్కిల్డ్ మేట్లకు శిక్షణ

**గీసుగొండ నవంబర్ 4 ప్రభాతవార్త:**



గీసుగొండ మండలంలోని 21 గ్రామపంచాయతీల నుండి ఎంపిక చేయబడిన 56 మంది మేట్లకు కొనాయి మాకుల రైతువేదిక లో శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. వారికి వీబీ గ్రామగ్ పథకం పూర్తి అంశాలు, పథకంలో క్రొత్తగా జరిగిన మార్పులు, మస్టర్ నిర్వహణ, రోజు వారి పని కోలతలకు మార్కెట్ ఇవ్వడం, పూర్తి వేతనం రూ. 308/ వచ్చేలా పనులు చేపించడం, రికార్డులు అప్డేట్ చేయడం, ప్రతి మేట్ (40) మంది చొప్పున వేతనదార్లకు పని కల్పించడం, ప్రస్తుతం జలసిరి నందు చేపట్టే పనులు మొదలగు అంశాలపై పూర్తి శిక్షణ ఇవ్వటం జరిగింది.ప్రస్తుత ఎల్నినో పరిస్థితులలో ప్రతి మేటు గ్రామాలలో వేతనదారులను మొబిలైజ్ చేసి (40) మంది తక్కువ కాకుండా పనులు చేయించి మండలంను ప్రగతి పథంలోకి తీసుకువెళ్లాలని, మేట్ బాధ్యతలు చక్కగా నిర్వహించాలని వారి గ్రూపులలో కొలతల ప్రకారం పనులు చేపించాలని ఎంపీడీవో మోడెం శ్రీధర్ మేట్లకు దిశా నిర్దేశం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ మోడం శ్రీధర్, ట్రైనర్స్ ఎపివో చంద్రకాంత్, ఈసీ శ్రీలత, టీఏ లు సత్యానారాయణ సింగ్, సుష్మ లు, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, రాజేష్ లు, స్థానిక పంచాయతీ కార్యదర్శి రామారావు,ఫీల్డ్ అసిస్టెంట్లు అనిల్, రాజ్ మహ్మద్, ప్రభాకర్, అన్ని గ్రామాల నుండి మేట్లు పాల్గొన్నారు.

## బాలాజీ విద్యాసంస్థల్లో అగ్ని ప్రమాదలపై అవగాహన కార్యక్రమం

**నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాలలో అగ్నిమాపక సిబ్బందిచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ వనజ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ రోజులలో ప్రతి ఒక్కరికి అగ్ని ప్రమాదల గురించి అవగాహన ఉండడం ఎంతో అవసరం అని అన్నారు. అందరూ అగ్ని ప్రమాదాలు జరగకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఎస్సై మోహన్ రావు, వారి సిబ్బందితో ఫైర్ ఇంజిన్‌ని స్కూల్‌కి తీస్కొని వచ్చి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వాటినుండి రక్షించుకోవడం వంటి విషయాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫైర్ సేఫ్టీ చిత్రపటాలను తీసుకొని వచ్చి ప్రదర్శించారు.

# డిగ్రీ పూర్తిచేసిన ప్రతీఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- టీజీసీటీఏ కార్యదర్శి డా.బ్రిజేష్ పిలుపు**

**జనగామ టౌన్, నవంబరు 4 ప్రభాతవార్త :**

డిగ్రీ పూర్తిచేసిన ప్రతీఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని టీజీసీటీఏ కార్యదర్శి డా.బ్రిజేష్ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డిగ్రీఅధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఇ.బ్రిజేష్ మాట్లాడుతూ "రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవలే జారీచేసిన కమిషనర్ కళాశాలవిద్య వారి, ఎమ్మెల్సీ ఓటర్‌నమోదు ఆదేశాలకు అనుగుణంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన, కీలక భాగస్వామ్యం పట్టభద్రులదేనని, దానికై ఓటుహక్కును వినియోగించుకొని సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. రాష్ట్రనాయకత్వం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా జనగామ ప్రభుత్వ డిగ్రీకళాశాలను సందర్శించి ప్రిన్సిపల్, అధ్యాపకుల, అధ్యాపకేతర సిబ్బందిని కలుసుకొని పలుసమస్యలపై చర్చించారు.కమిషనర్ కళాశాల విద్యవారి ప్రత్యేక శ్రద్ధవల్లే ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలియజేస్తూ, ఈ డిసెంబర్ నెలవరకు ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులకు వేతనాలను అందించడంపై హర్షం వ్యక్తంచేశారు. కళాశాల



విద్యా బలోపేతానికై "ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, కళాశాలలకు ఆదనంగా 400గెస్ట్ అధ్యాపకులను అందించాలని, 500పైగా విద్యార్థులు గల ప్రతిప్రభుత్వ డిగ్రీకళాశాలకు ఒక టీఎస్‌కేసీ మెంటారు కేటాయించాలని ఈ సందర్భంగా వారు కమిషనర్, కళాశాల విద్య అధికారులను విన్నవించారు. అంతేగాకుండా ప్రస్తుతం డిగ్రీ కళాశాల గల సమస్యలను తెలుసుకొని వాటి సత్వరపరిష్కారానికి కమిషనర్, కళాశాల విద్యఅధికారులకు విన్నవించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డిగ్రీకళాశాల అధ్యాపకులసంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, సంఘ రాష్ట్రబాధ్యులు డా.అమరేందర్‌రెడ్డి, సంఘ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి డాక్టర్ సుభాష్‌రెడ్డి, టీజీసీటీఏ వరంగల్ జిల్లా బాధ్యులు డాక్టర్ సమ్మయ్య, ఆడెపు రమేష్, డాక్టర్ బాసాని సీతారాం, కిషోర్, మహేందర్, భద్రు, కళాశాల గెస్ట్ అధ్యాపకులు గణేష్, మెంటార్ కరుణాకర్ పాల్గొన్నారు.

# పరిపాలన చేతకాక చేతులెత్తేసిన సీఎం రేవంత్‌రెడ్డి

**- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**కొడకండ్ల, నవంబరు 4 ప్రభాతవార్త :**

పరిపాలన చేతకాక సీఎం రేవంత్‌రెడ్డి చేతులెత్తేశాడని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటరునమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరునమోదు కార్యక్రమం పురోగతిపై నాయకులతో సమీక్షించి, అర్హులైన ప్రతీఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీనాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ అందరూ సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటునమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కరోనాసమయంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు నీరు, విద్యుత్ సహా అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. కాగా, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులెత్తేశాడని ఆరోపించారు. నావల్ల కాదంటున్న ముఖ్యమంత్రి మరి ఎందుకు ఆ కుర్చీలో ఉన్నావని నిలదీశారు. దేవాదుల ప్రాజెక్టులో పంపులు ఎందుకు ఆన్‌చేయలేదని ప్రశ్నించారు. సంబందిత అధికారులను అడిగితే కనీసం మోటార్లు కూడా రిపేర్‌చేసేందుకు డబ్బులు లేవంటున్నారని వారు మొర పెట్టుకుంటున్నారన్నారు. కరెంట్ కోతలపాపం రేవంత్‌రెడ్డిదేనన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఎనిమిది నెలలు కష్టమేనని చేతులు ఎత్తేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని



ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదంతా రేవంత్‌రెడ్డి చేసిన పాపమేనన్నారు. ఒకప్పుడు చంద్రబాబు నాయుడే తెలంగాణలో భూములరేట్లు అధికంగా ఉన్నాయన్నారు కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో భూములధరలు పెరుగుతున్నాయి, తెలంగాణలో పడిపోతున్నాయని ఎద్దేవాచేశారు. దీనికికారణం ఈ మూర్ఖపు రేవంత్‌రెడ్డే కారణమన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల భాగస్వామ్యం పెరిగేలా ప్రతినాయకుడు, కార్యకర్త బాధ్యతగా కృషిచేయాలని కోరారు.

**- ఉపసర్పంచ్ పుట్టినరోజు వేడుకలు..:**

కొడకండ్ల ఉపసర్పంచ్ ఎండీ షన్న పుట్టినరోజు కలిసి రావడంతో ఇదే వేదికపై కేక్ కటిచేసి ఆయనకు మాజీమంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో మండల బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యనాయకులు సింధెరామోజీ, అభిమాన్ గాంధీనాయక్, డి.వెంకటేశ్వరరావు, కుందూరు అమరెందర్ రెడ్డి, చెంచు రాజిరెడ్డి, మసురం వెంకటనారాయణ, దేశగాని సతీష్, మేటి శ్రీరాములు, మగ్యానాయక్, పలుగ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ డిపోలు, సూపర్ మార్కెట్లలో తనిఖీలు

**- తక్కువ తూకంతో బియ్యంవిక్రయిస్తున్న వారిపై కేసులనమోదు**

**జనగామ, నవంబరు 4 ప్రభాతవార్త :**



జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశాల మేరకు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంతోపాటు బియ్యంవిక్రయాల్లో తూనికలు, ధరల విషయంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకునేందుకు బుధవారం జిల్లాలోని రైస్‌డిపోలు, సూపర్‌మార్కెట్లలో తూనికలు, కొలతలశాఖ అధికారి ఝాన్సీ, డీసీఎస్ఓ సురేష్‌రెడ్డి తనిఖీలు నిర్వహించారు.ఈతనిఖీల సందర్భంగా రైస్‌డిపోలు, సూపర్‌మార్కెట్లలో విక్రయిస్తున్న బియ్యం బ్యాగులను పరిశీలించగా, కొన్నిబియ్యం బ్యాగుల్లో నిర్ణీత ప్రమాణాల కంటే తక్కువతూకం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినియోగదారులను మోసంచేస్తూ తక్కువతూకంతో బియ్యంవిక్రయిస్తున్న సంబంధిత వ్యాపారులపై కేసులునమోదు చేశారు.అలాగే బియ్యం విక్రయించే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలపట్టిక ప్రకారం మాత్రమే వినియోగదారులకు బియ్యం విక్రయించాలని సూచించారు. బియ్యంరకాలను బట్టి నిర్ణయించిన ధరలవివరాలు బీపీటీ /కెఎన్ఎం 66- కిలోకు రూ.66, ఆర్ఎన్ఆర్/ తెలంగాణ సోనా - కిలోకు రూ.74, హెచ్ఎంటీ/జెఎస్ఆర్ - కిలోకు రూ.79వ్యాపారులు నిర్దేశించిన ధరల పట్టికను తప్పనిసరిగా పాటించాలని, ధరల వివరాలను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. బియ్యంబ్యాగుల తూకంలో ఎలాంటి తేడాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వినియోగదారులకు సరైన తూకంతోపాటు నిర్ణీతధరలకే బియ్యం విక్రయించాలని స్పష్టంచేశారు.ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తక్కువ తూకంతో బియ్యం విక్రయించడం (లేదా) నిర్ణీత ధరలకంటే అధికధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే సంబంధిత వ్యాపారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలో ఏసీఎస్ఓ ఇర్ఫాన్‌ఖాన్, డీటీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కప్ మండలస్థాయి ఇండోర్ గేమ్స్

**తరిగొప్పుల, ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి కలెక్టర్‌కప్ ఇండోర్‌గేమ్స్ పోటీలు ఆర్గనైజేషన్ కమిటీ కన్వీనర్లు ఎన్.జానకి, హెచ్ ఎం కె.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన 6నుండి 12తరగతుల విద్యార్థినులు యు-14, యు - 17 విభాగాల్లో చెస్, క్యారమ్స్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు తమప్రతిభను, మేధస్సును ప్రదర్శించారు.




# లక్ష్మణ్ కుటుంబానికి మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆర్థికసాయం

**బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలం కొన్నెగ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్‌గౌడ్ మృతిపట్ల చలించిపోయిన జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన సొంతనిధుల నుంచి రూ.లక్ష చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. పిల్లల ఉన్నత చదువులకు అవసరమైన సహాయం అందిస్తానని, ఆయన భార్యకు మెడికల్ కాలేజీలో ప్రభుత్వ ఉద్యోగంకల్పించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించి, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషిచేస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలనాయకులు విద్యానాథ్, మాజీ సర్పంచ్ వేముల వెంకట్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**- ఉద్యమకారుల ఫోరం పరామర్శ..:**

వేముల లక్ష్మణ్‌గౌడ్ కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి మల్లేష్‌గౌడ్ బుధవారం జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చారు.

**- విమర్శలు కాదు.. కుటుంబానికి పరిహారం ఇవ్వాలి:**

వేముల లక్ష్మణ్‌గౌడ్ మృతిని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదని, బచ్చన్నపేట మండల మాజీసర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. అర్హులైన ఉద్యమకారులందరికీ ప్రభుత్వం తక్షణ ఆర్థికసహాయం అందించాలని, లక్ష్మణ్‌గౌడ్ కుటుంబానికి ప్రత్యేక పరిహారం ప్రకటించి ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై చిత్తశుద్ధి ఉంటే విమర్శలు పక్కనపెట్టి ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీఅధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పుర్ణచందు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్

**చిల్పూర్, నవంబరు 4 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో బుధవారం గ్రామసర్పంచ్ నీల కర్ణాకర్ అంగన్వాడీ భవనానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్ఆర్‌జీఎస్ ద్వారా మంజూరైందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీలత రాజు, వార్డుసభ్యుడు డిండిగల రమేష్, గ్రామసిబ్బంది తుపాకుల రాజు, ప్రజలు పాల్గొన్నారు.



## సర్వేంద్రియానం నయనం ప్రధానం

**- గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి**

నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:



మానవులకు అన్ని అవయవాల కన్నా నయనాలు (కళ్ళు) ముఖ్యమని అందుకే పెద్దల మాట సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే సూక్తికి అనుగుణంగా జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి అనారోగ్య బాధితులకు ఉచితంగా శాస్త్ర చికిత్స చేయించడంతో పాటు మరి కొంత మందికి ఉచితంగా అద్దాలు అందజేయడం సంతోషంగా ఉందని ఆ ట్రస్ట్ చైర్మన్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇటీవల ఏర్పాటుచేసిన కంటి పరీక్షల శిబిరంలో కొంతమందికి ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేయించగా మరి కొంతమందికి వారికి ఉన్న కంటి సమస్యకు అనుగుణంగా అద్దాలను తయారు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలా కంటి సమస్యలతో బాధపడుతున్న 212 మంది ని గుర్తించిన వైద్యులు వారి సమస్యలకు అనుగుణంగా కంటి అద్దలు తయారు చేయించగా బుధవారం జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి అద్దలు ఉచితంగా అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగడమే జనతా ట్రస్టు లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇలా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అద్దాలు ఉచితంగా అందించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులతోపాటు జుర్రు రాజు,బిజెపి మల్లబెల్లి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్. నాయకులు వల్లే పర్వతాలు, కొండ్లె రమేష్, బత్తిని కుమారస్వామి, తిమ్మాపురం శివ. సుదగాని ప్రమోద్. నల్లబెల్లి మండలం తో పాటు దుగ్గొండి మండలాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**- ఎన్నికల కోఆర్డినేటర్ రమేష్**

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:



అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కోఆర్డినేటర్ తప్పెట రమేష్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరుతో మాట్లాడుతూ గుర్తింపు పొందిన యూనివర్సిటి నుండి నవంబర్ 1, 2023 లోపు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారంత ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అర్హులన్నారు. గతంలో ఓటు హక్కు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరోసారి వారంతా ఫామ్ 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు యువకులకు వయోజనులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుదం అన్నారు. ఇలాంటి అవకాశాన్ని యువకులు వినియోగించుకోవాలన్నారు.

## కరాటే పోటీల్లో శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:



రామవరం గ్రామంలోని శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థి 70వ ఎస్‌జీఎఫ్ కరాటే స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల నిర్వహించిన కరాటే పోటీల్లో మైనస్ 62 కేజీల విభాగంలో 9వ తరగతి విద్యార్థి అజ్మీర అభినయ్ బంగారు పతకం సాధించాడు. ఈ విజయంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గిరగాని రాహుల్‌వర్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా పతకం సాధించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరాటే కోచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అభినయ్‌ను అభినందించారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా అధ్యక్షులు సంఘం మహేందర్ అధ్యక్షతన నర్సంపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరువు తాండవిస్తుందని వరి మొక్కలు అరటి పసుపు పత్తి మొదలైన ప్రధాన పంటలు వర్షాధారలేక ఎండిపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని ప్రభుత్వము తక్షణమే స్పందించి వరంగల్ జిల్లాలోని ప్రధాన చెరువులు రామప్ప లక్నవరం పాకాల మాదన్నపేట రంగయ్య చెరువు మొదలగునవి కాకతీయుల కాలం నాటి నిర్మాణం శైలిలో వర్ష భావంతో నిండుకుండలా నీరు ఉండి వరంగల్ ఉమ్మడి జిల్లా రైతులకి వరి పంట ప్రధానంగా అందించేదని అయితే ఈ కరువు పరిస్థితుల వల్ల పైన తెలిపిన చెరువులన్నీ నీరు లేక రైతులేసినటువంటి వరి ఎండిపోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాబోయే రోజులకి రైతులు ఇబ్బంది పడకుండా ఎకరానికి 50,000 చొప్పున రైతులకి అందించి రైతులను ఆదుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జన్ను శ్రీను ఏరుకొండ సదానందం, మిట్ట కడుపుల రవి, జన్ను కనకయ్య, తనువుల సుధాకర్, ఏరుకొండ సదానందం గౌడ్, లింగాల కుమారస్వామి, చిలుపూరు బిక్షపతి జన్ను రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఐక్య మత్యంతో గ్రామాల అభివృద్ధి

**దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త:** ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల




అభివృద్ధి జరుగుతుందని లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని పీజీతండా గ్రామంలో బుదవారం ఉపాధిహామి పథకంపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలి ఉపాధి హామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య చంద్రశేఖర్, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సామాజిక తనిఖీ బృందం పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఎన్నిక

ఖానాపురం, నవంబర్ 4, ప్రభాతవార్త:

మండలంలోని బుధరావుపేట గ్రామంలో శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి, దుర్గామాత దేవస్థాన నూతన కమిటీని గ్రామస్తులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షురాలుగా పులిగిల్ల రమాదేవి, ఉపాధ్యక్షురాలుగా కొమ్మిడి సుగుణ, ప్రధాన కార్యదర్శిగా కర్ర సుకన్య, సహాయ కార్యదర్శిగా కొమ్మినేని పద్మ, కోశాధికారిగా కట్లోజు హేమలత. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు పులిగిల్ల రమాదేవి, కార్యవర్గ సభ్యులను గ్రామస్తులు, భక్తులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. దేవాలయ అభివృద్ధి, భక్తులకు సేవలందించడంలో కృషి చేస్తామని పేర్కొన్నారు.



# నర్సంపేట వార్త

## కోదండరామస్వామి ఆలయంలో దశాబ్ధి వేడుకలు

నెక్కొండ, నవంబర్ 4, ప్రభాతవార్త:



మండలం తోపనపల్లి గ్రామంలో కోదండ రామస్వామి దేవస్థానం నిర్మాణం పూర్తయి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ ధోనికెన సారంగపాణి, మాజీ సర్పంచులు బొల్లెబోయిన వీరస్వామి, వడ్డే సురేష్, బల్ల వెంకన్న, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ మండే వెంకన్న, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సొల్లేటి రవికుమార్, తోపనపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు కుల్ల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ బండారి సమ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు మట్టే వెంకన్న, గ్రామ ఉపసర్పంచ్ నీలకంఠం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమీషనర్‌కు స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్

**నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** నర్సంపేట మున్సిపల్ నూతన



కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కంచర్ల నరేష్ రెడ్డికి నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కమిషనర్ కంచర్ల నరేష్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నూతన కమిషనర్ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణం అభివృద్ధి మరింత వేగవంతం కావాలని, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనలో సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, మాదాసి రవి, బీరం భరత్ రెడ్డి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎస్ అఖిల భారత 36వ రైతు సభలను విజయవంతం చేయాలి

**దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఏఐకేఎస్ అఖిల భారత 36వ రైతు మహాసభలను విజయవంతం చేయాలని ఏఐకేఎస్ మండల శాఖ అధ్యక్షుడు చల్ల నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నల్గొండలో జరిగే 15, 16, 17, 18 తేదిలలో జరిగే ఏఐకేఎస్ రైతు మహాసభలను గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. ఏఐకేఎస్ నిరంతరం రైతుల సమస్యల కోసం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు పోరాటం చేశారన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జిల్లా డాన్సర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక..

- గౌరవ అధ్యక్షుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవం...
- అధ్యక్షుడిగా సొల్లు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నరేష్ జీ

భూపాలపల్లి టౌన్, నవంబర్ 4, ప్రభాతవార్త:





జయశంకర్ భూపాలపల్లి జిల్లా డాన్సర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు దుర్గం రమేష్, సానా సుధాకర్, కప్పల రాజేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎంపిక ప్రక్రియ జరిగింది. జిల్లాలోని డాన్స్ కళాకారుల సంక్షేమం, వారి హక్కుల సాధనకు నూతన కమిటీ కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా సొల్లు రాజశేఖర్ (శేఖర్ మాస్టర్), కోశాధికారిగా తూర్పాటి నాని మాస్టర్, ఉపాధ్యక్షుడునిగా రామిళ్ళ రాకేష్ మాస్టర్, జనరల్ సెక్రెటరీగా నరేష్ జీవ మాస్టర్, జాయింట్ సెక్రెటరీగా దూట తిరుపతి (నిమో) మాస్టర్, ప్రెస్ అండ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గా రాపర్తి పవన్ మాస్టర్, ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ గా చాగల రాకేష్ మాస్టర్ లు ఎన్నికయ్యారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నూతన కార్యవర్గం యూనియన్ నాయకులకు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపింది. కార్యక్రమంలో ఈసీ మెంబర్లు శ్రావణ్, మహేష్, కళ్యాణ్, బబ్లు, కుశాల్, అఖిల్, రంజిత్, అనిల్, రఘు, హరికృష్ణ, శ్రీకాంత్, సాయిచంద్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ పార్లమెంట్

- వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు...
- నాయకత్వ లక్షణాలతోనే వికసిత్ భారత్ సాధ్యం..
- నిర్వాహకుల వెల్లడి...

భూపాలపల్లి టౌన్, నవంబర్ 4, ప్రభాతవార్త:




భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువభారత్ (కేంద్ర ప్రభుత్వం) ఆధ్వర్యంలో, జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్ ఆదేశాల మేరకు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ - యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అనే అంశంపై జిల్లా స్థాయి ఉపన్యాస (ఎలొక్యూషన్) పోటీలు నిర్వహించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల సంస్కరణలు, జాతీయ అభివృద్ధిలో యువత పాత్రపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ పోటీలు సాగాయి. అనంతరం విభాగాంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా క్రీడల అధికారి రఘు, కళాశాల ప్రిన్సిపల్ ఏ. రమణరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మొహమ్మద్ రుక్సానా హాజరయ్యారు. న్యాయనిర్ణేతలుగా డాక్టర్ కవిత (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్), డాక్టర్ చంద్రకళ, డాక్టర్ లక్ష్మీనారాయణ (ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల), రాధిక (టీజీఆర్‌డబ్ల్యూసీ, ఏటూరునాగారం) వ్యవహరించారు. యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, వక్తృత్వ నైపుణ్యాలు పెంపొందించి వికసిత్ భారత్ నిర్మాణంలో వారిని భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని మేరా యువభారత్ ప్రోగ్రాం ఆర్గనైజర్ వెల్దండ సురేష్ సమన్వయం చేయగా, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్ లను మంజూరు చేసి పంపిణీ చేయాలి

చిట్యాల, నవంబర్ 4 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు కొత్త ఆసరా పింఛన్లను మంజూరి చేసి, పంపిణీ చేయాలని వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్ లను దసరాకు కానుకగా ఇస్తామని, హామీ ఇచ్చి అమలు పరచకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ కొత్త పెన్షన్ లు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం కొత్త పెన్షన్ ల కోసం దరఖాసులు స్వీకరించి, దర్యాప్తు చేసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు కాలేదని తెలిపారు. ఇచ్చిన ఆమె మేరకు ప్రభుత్వం కొత్త పింఛన్లను మంజూరి చేసి పంపిణీ చేయాలని పుల్ల మల్లయ్య కోరారు.

## కరువు మండలాల్లో రైతులకు బ్యాంకుల ఊరట..

- పంట రుణాల పునర్వ్యవస్థీకరణ, 12 నెలల మారటోరియం విధింపు...
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:



జిల్లాలో కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభావిత మండలాల రైతులకు బ్యాంకుల ద్వారా అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందించి తక్షణ ఉపశమనం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎల్డీఎం బి. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక డీఎల్సీసీ, డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు ప్రభావిత మండలాలైన కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హర్ రావు, కొత్తపల్లి గోరి ప్రాంతాల్లోని రైతులకు ఎస్ఎల్‌బీసీ, ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం పంట రుణాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలన్నారు. బాధిత రైతులకు 12 నెలల మారటోరియం కల్పించడంతో పాటు, రుణాల చెల్లింపు కాలపరిమితిని 36 నెలల వరకు పొడిగించినట్లు వివరించారు. ఈ సమయంలో రుణ వసూళ్ల కోసం రైతులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని బ్యాంకర్లను స్పష్టం చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున గత సీజన్‌లో లక్షా 5 వేల ఎకరాలుగా ఉన్న వరి సాగు విస్తీర్ణాన్ని ఈసారి 38 వేల ఎకరాలకే పరిమితం చేసేలా వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ వెల్లడించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులతో కలసి బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం రుణాలు అందించి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం యశ్వంత్ సాయి, నాబార్డ్ ఏజీఎం చైతన్య, ఏజీఎం చంద్రశేఖర్, ఎస్బీఐ ఆర్ఎం ఏవీఎన్ సుబ్బారావు, యూబీఐ ఏజీఎం తేజవత్ సర్వేశ్, డీసీసీబీ, కేడీసీసీ అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావుతో పాటు వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.



## చిన్న కాళేశ్వర ప్రాజెక్టు భూసేకరణను వేగవంతం చేయాలి..

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- పెండింగ్ అవార్డుల జారీ, మ్యుటేషన్లు, టైటిల్ వివాదాలపై ఐడిఓసీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష
- రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖలు సమన్వయంతో పనిచేసి జాప్యం లేకుండా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశం

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఇరిగేషన్ అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అవార్డుల జారీ, భూముల మ్యుటేషన్లు, ప్రతిపాదనలు, టైటిల్ వివాదాలు, ప్రభుత్వ భూముల అంశాలపై కూలంకషంగా చర్చించారు. గ్రామాల వారీగా భూసేకరణ స్థితిగతులు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష జరిపారు. సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి వివరాలు, అవార్డు స్థితి, మ్యుటేషన్, యాజమాన్య హక్కులపై అధికారులకు పూర్తి స్పష్టత ఉండాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ భూములపై స్పష్టమైన నివేదిక రూపొందించి తదుపరి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇరిగేషన్ శాఖ నుంచి రావాల్సిన మ్యుటేషన్ ప్రతిపాదనలను వెంటనే పంపాలని తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతికి ఆటంకం కలగకుండా, భూసేకరణలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ సౌరబ్ శర్మ, సర్వే, ఇరిగేషన్ శాఖల అధికారులు మరియు కాటారం డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## తాడిచర్ల అర్హులందరికీ నష్టపరిహారం అందించాలి...

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- అనుమతి ఉన్న ఇళ్లనే పి.ఎన్. లో చేర్చాలని ఆదేశం...
- ఆర్ఎన్ఆర్, భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచన..

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** తాడిచర్ల డేంజర్ జోన్ పరిధిలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునరావాసం, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జెన్‌కో, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2022కి ముందు గ్రామ పంచాయతీ అనుమతులతో నిర్మించిన ఇళ్లను మాత్రమే నిబంధనల ప్రకారం పి.ఎన్. (ప్రాజెక్ట్ నోటిఫికేషన్) పరిధిలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. గతంలో ఒకే వ్యక్తి పేరుపై పలు అక్రమ ఇంటి నంబర్లు కేటాయించినట్లు గుర్తించినందున, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అసలైన లబ్ధిదారులను తేల్చాలని స్పష్టం చేశారు. అందిన ఒరిజినల్ పిటిషన్లను పరిశీలించి, పక్కాగా ఆర్ఎన్ఆర్ (పునరావాసంపునర్నిర్మాణం) ప్రక్రియతో పాటు భూసేకరణ, అవార్డుల ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్ల వివరాలను జియో కోఆర్డినేట్స్, ఫొటోలు, డిజిటల్ రూపంలో నమోదు చేయాలని, గ్రామసభల నిర్వహణకు ముందస్తు నోటీసులు ఇవ్వాలని సూచించారు. భూసేకరణ, పునరావాసంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జెన్‌కో సీఈ శ్రీప్రకాష్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌లో భీమా కేసులను ఎక్కువ సంఖ్యలో పరిష్కరించాలి



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ఈ సంవత్సరపు చివరి జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 12న జరగనున్నదని ఈ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులను పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.మురళీమోహన్ పిలుపునిచ్చారు. బుధవారం న్యాయమూర్తి భీమా కంపెనీ అధికారులతో దృశ్య మాధ్యమం ద్వారా కంపెనీ న్యాయవాదులతో ప్రత్యక్షంగా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత లోక్ అదాలతో కేవలం 24 నష్టపరిహార కేసులు మాత్రమే పరిష్కరించబడ్డాయని ఈసారి కనీసం 50 కేసులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ 16 కేసులను గుర్తించిందని కంపెనీ అధికారి శశికాంత్ వివరించగా అభినందించిన న్యాయమూర్తి మిగతా బీమా కంపెనీలు కూడా త్వరగా లోక్ అదాలత్‌లో పరిష్కరించదగబడిన కేసులను గుర్తించి వివరాలు న్యాయ సేవా సంస్థకు పంపించాలని సూచించారు. ఆయా కేసుల పరిష్కారానికి ముందస్తు లోక్ అదాలత్ ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. లోక్ అదాలత్‌లో నష్టపరిహారాన్ని నిర్ణయించేటప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను విధిగా పాటించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వాతి మురారి, బీమా కంపెనీల న్యాయవాదులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయు ఉద్యోగుల డిఏ మంజూరు చేయాలి



**మహబూబాబాద్ టౌన్,నవంబర్4,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో పదవీ విరమణ పొందిన విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన డిఏల ఏరియర్స్‌ను మంజూరు చేయాలని జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. బుధవారం జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడం లేదనే చందంగ డిడిఓల పరిస్థితి నెలకొందన్నారు. కొంతమంది డిడిఓలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నేటికి మంజూరు కావడం లేదని తక్షణమే మంజూరు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులని ఆదుకోవాలని కోరారు.బిల్లులు ఈ కుబేర్‌కు పోయిన తర్వాత డబ్బులు చేతికి రావడానికి సంవత్సర కాలం పైన పడుతుందని అయినా మా వృద్ధుల మీద ఇంత నిర్లక్ష్యం తగదని ఆరోపించారు. దయచేసి మా రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, కోలా దర్గయ్య, చంద్రమౌళి, మురళీధర స్వామి, సుంకరి వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి తదితర ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గార్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



**గార్ల,నవంబర్4,ప్రభాతవార్త:**

గార్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో కుంట రామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగిన వ్య.కా.స మండల కమిటీ సమావేశంలో అయన మాట్లాడుతూ విబిజీరాంజీ పథకం ద్వారా పనులు చేపట్టడంతో పాటు పని దినాలు పెంచి, కనీస వేతనాలు అమలు చేయాలని, కరువు పెన్షన్ రైతులకు, కూలీలకు నెలకు రూ.10వేల చొప్పున 6 నెలలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురువక పంటలు దెబ్బతిని రైతులు అప్పుల ఊబిలో కురుకుపోయారని దీంతో మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల రీత్యా తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని, పంచాయతీలకు ప్రత్యేక కరువు నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.స మండల గౌరవ అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు బి రాజ్యలక్ష్మి, ఇమ్మడి లచ్చయ్య, పి.వెంకన్న, సందీప్, జె.శ్రీను, టి.ధనమ్మ, టి.జ్యోతి, బి.పద్మ తదితరులు ఉన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనే నిజమైన నివాళి

**మహబూబాబాద్ టౌన్,నవంబర్4,ప్రభాతవార్త:**

అమరవీరుల ఆశయాలను సాధించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని



సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న పిలుపునిచ్చారు. నవంబర్ 1నుండి9 వరకు నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ మండలం వి.ఎస్.లక్ష్మిపురం గ్రామంలో కామ్రేడ్ సురేష్ అన్న, కామ్రేడ్ కొమ్ము క్రిష్టయ్య స్మారక స్థూపాల వద్ద సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి మండల వెంకన్న మాట్లాడుతూ భూమి, భుక్తి దేశ విముక్తి కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం ఎందరో అమరవీరులు బూటకపు ఎన్‌కౌంటర్‌లలో అమరులయ్యారన్నారు. వారి ఆశ సాధన కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యం కోసం అమరవీరులు ఆశించిన సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ హలావత్ లింగన్న, గ్రామ నాయకులు కొండ నరసయ్య, మట్టిపల్లి గుట్టయ్య, ఎలుక యాకసాయిలు, సుభద్ర, వెంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.

## పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలి

**గార్ల,నవంబర్4,ప్రభాతవార్త:**

మూస పద్ధతిలో ప్రతి యేటా ఒకే పంట కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. మండల పరిధి పోచారం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతి బచావో అభియాన్ (సాగు భూమి సంరక్షణ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులు విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వినియోగించడం ద్వారా బూసారం దెబ్బ తింటుందని, రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులను వినియోగించడం ద్వారా భూమి యొక్క భౌతిక స్థితి మెరుగవుతుందని, నీటి నిల్వ సామర్థం, కార్బన్ శాతం పెరిగి పంటలకు అనువుగా తయారవుతుందని సూచించారు. వరి ప్రత్తి మొక్కజొన్న కు బదులుగా చిరు దాన్యాలు పప్పుదినుసులు, కూరగాయల సాగు ద్వారా రైతులు తక్కువ నీటి వినియోగం,తక్కువ కాల పరిమితిలో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులు ఈదిశగా ఆలోచన చేయాలని, బూసారం పరిరక్షణకు ప్రతి రైతు ముందుకు రావాలని, ప్రస్తుత ఎల్ నినో పరిస్థితికి అనుగుణంగా సాగు చేపట్టాలని, సాంకేతిక సలహాలు సూచనలు కొరకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రస్తుత పంటలలో సూక్ష్మ దాతులోపాలను, సవరణకు సూక్ష్మ పోషకాలను వాడాలని మిర్చిలో వైరస్, కాండం కుళ్ళు తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలని వైరస్ నివారణకు వేప నూనెను వాడాలని, కాండం కుళ్ళు తెగులు నివారణకు బ్రైకో డెర్మా/కోసైడ్/కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను మొక్క మొదలలో డ్రెంచింగ్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి పూజిత, పశు వైద్యధికారి సురేష్, ఇరిగేషన్ ఏఈ భరత్, గ్రామపంచాయతీ సర్పంచ్ రమ్య, ఉప సర్పంచ్ సురేష్, సెక్రటరీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.









## గుడుంబా స్థావరాలపై పోలీసుల ఆకస్మిక దాడులు

**-300 లీటర్ల బెల్లం పానకం, 20 కిలోల నల్లబెల్లం ధ్వంసం**

**-12 లీటర్ల గుడుంబా,5 కిలోల పట్టిక స్వాధీనం**

**-ఐదుగురిపై కేసులు నమోదు**

**బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్4:**



నిషేధిత గుడుంబా తయారీ విక్రయాలపై బయ్యారం పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ ప్రశాంత్ బాబు ఆధ్వర్యంలో రామచంద్రపురం పరిధిలోని పలు స్థావరాలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 300 లీటర్ల బెల్లం పానకం,20 కిలోల నల్లబెల్లం,5 కిలోల పట్టికతో పాటు 12 లీటర్ల గుడుంబాను గుర్తించి ధ్వంసం చేశారు.ఈ వ్యవహారంలో ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ బాబు తెలిపారు.గుడుంబా సేవించడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ,కొందరు అక్రమంగా నాటుసారా తయారు చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.గ్రామాల్లో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని,అక్రమ తయారీదారులు, విక్రయదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో ఎస్ఐతో పాటు హెడ్ కానిస్టేబుల్ పాపారావు,సారంగపాణి, మోహన్,రజిని తదితరులు పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో చేతన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

**బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్4:**



చేతన ఫౌండేషన్ అధ్యక్షులు వెనిగళ్ళ రవికుమార్, రేణుక దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని సమాజ సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ఉన్న అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో ప్రత్యేక సేవ కార్యక్రమాలు నిర్వహించారు.కడప జిల్లా ప్రొద్దుటూరులోని శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి సేవ వృద్ధాశ్రమం,ఖమ్మంలోని అన్నం సేవ ఫౌండేషన్,మహబూబ్‌నగర్ లోని టచ్ అనాథాశ్రమంలో వృద్ధులు,చిన్నారులకు భోజనాలు వడ్డించి,పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.చేతన ఫౌండేషన్ ద్వారా ఏళ్లుగా దివ్యాంగులకు సహాయం,పేద విద్యార్థులకు విద్యా సామగ్రి,మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ, నిరుపేదలకు వైద్య సహాయం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆశ్రమ నిర్వాహకులు ప్రశంసించారు. సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన వెనిగళ్ళ రవికుమార్,రేణుక దంపతులకు ఆశ్రమాల నిర్వాహకులు,స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షి ంచారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీజేపీ నేత తుమ్మల

**బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్4:**





ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ జిల్లా ఫైనాన్స్ సెల్ కన్వీనర్ తుమ్మల శ్రీనివాస్ రావు తీవ్రంగా ఖండించారు. ప్రధానమంత్రి మోదీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంత్రిస్తున్నారంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని తుమ్మల పేర్కొన్నారు. ప్రధానమంత్రితో ఐదు నిమిషాల చర్చలోనే మోదీ దేశద్రోహి అని నిరూపిస్తానంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రజల దృష్టిని ఆకర్షించేందుకేనని తుమ్మల శ్రీనివాస్ రావు విమర్శించారు. దేశ ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై ఆరోపణలు చేసే ముందు వాటికి తగిన ఆధారాలు చూపించాలని సూచించారు.రాజకీయ విమర్శలు విధానాలు,ప్రజా సమస్యల ఆధారంగా ఉండాలే తప్ప వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరికాదని ఈ సందర్భంగా తుమ్మల శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటిని మర్యాదపూర్వకంగా కలిసిన దాస్యం వినయ్ భాస్కర్

నవంబర్ 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:



హనుమకొండ నగరానికి విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, వేద పండితులు, ధార్మిక చింతనాపరులు శ్రీ చాగంటి కోటేశ్వరరావు ని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు తో ఆధ్యాత్మిక, ధార్మిక అంశాలపై ఆత్మీయంగా ముచ్చటించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లోకి తీసుకెళ్తూ తన ప్రవచనాల ద్వారా సమాజానికి మార్గదర్శనం చేస్తున్న చాగంటి కోటేశ్వరరావు సేవలను దాస్యం వినయ్ భాస్కర్ కొనియాడారు.ఆధ్యాత్మికతతో సమాజంలో నైతిక విలువలు, మానవీయత, ధర్మబద్ధమైన జీవన విధానం పెంపొందించేందుకు చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఎంతగానో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

## హాస్టల్ వర్కర్స్ కు ప్రభుత్వ ఖజానా నుండి వేతనాలు చెల్లించాలి

- బొట్ల చక్రపాణి డిమాండ్



నవంబర్ 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

పాలిటెక్నిక్ అనుబంధ బాలుర బాలికల హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లకు విద్యార్థుల నుండి కాకుండా ప్రభుత్వ ఖజానా నుండి నేరుగా వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలకు అనుబంధంగా ఉన్న బాలుర మరియు బాలికల హాస్టళ్లలో అనేక సంవత్సరాలుగా కార్మికులు వివిధ హోదాల్లో పనిచేస్తూ విద్యార్థులకు నిరంతరం సేవలందిస్తున్నారని,అయితే, ఈ కార్మికులకు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న డబ్బుల నుంచి అతి తక్కువ వేతనాలు చెల్లించడం జరుగుతున్నదాని దీనివల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల నుంచి వసూలు చేసే నిధులపై ఆధారపడకుండా, కార్మికులకు ప్రభుత్వ ఖజానా నుంచే ప్రతి నెలా కనీస వేతనాలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రతి కార్మికునికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు,గుర్తింపు కార్డులు,ఉద్యోగ భద్రత,కనీస వేతనాలు,ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం చట్టబద్ధహక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికోసం ప్రభుత్వానికి నివేదించాలని ప్రిన్సిపాల్ గారిని కోరారు. అందుకు ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ మారపల్లి సుధాకర్ నాయకులు దామోదర్ అశోక్ శేఖర్ రాజు లత భవాని రజిని సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## చదువుతోపాటు క్రీడల్లో రాణించండి

- ఎస్సై, గంగారపు కరుణాకర్

నెల్లికుదురు నవంబర్ 04 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు



క్రీడల్లో రాణిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్ అన్నారు జిల్లా స్థాయిలో సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికై నిర్మల్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులకు బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాఫ్ట్‌బాల్ ఐదు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు విద్యార్థులు సెల్ ఫోన్లు టీవీలు ఇతర సోషల్ మీడియా పట్ల బానిసలు కాకుండా పట్టుదలతో చదువు కొనసాగిస్తూనే నచ్చిన క్రీడల్లో ఎవరికి అందనంత స్థాయికి ఎదిగేలా కఠోర శ్రమ పట్టుదలతో రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు సాధించేలా మీకంటూ చరిత్రలో ఒక పేజీని లికించుకునేలా కష్టపడి తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి దేశానికి మంచి పేరుతీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ జిల్లా అధ్యక్షులు సంజీవరావు, జిల్లా కార్యదర్శి సమ్మెట ప్రేమ్ కుమార్, బేస్‌బాల్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సాఫ్ట్‌బాల్ ఉపాధ్యక్షుడు ఎ. శ్రీనివాస్, వ్యాపార వేత్త వేముల బాబ్జి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్ది రాజేష్ మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చెన్నబోయిన శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ తాళ్ళ ప్రణయ్, కోచ్ బి. నవీన్ తదితరులు ఉన్నారు.

## మేడిగడ్డపై రాజకీయాలెందుకు...?

- పుట్ట మధును నిలదీసిన కొండగొర్ల బాపు
- కేసీఆర్ కుటుంబంతో కలిసి వేల కోట్లు దోచుకున్నది చాలదా..?
- ఉనికి కాపాడుకునేందుకే ప్రాజెక్ట్ సందర్శనల డ్రామాలు..
- మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు...
- కాటారం సబ్ డివిజన్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు

మహాముత్తారం, నవంబర్ 4, ప్రభాతవార్త: కమిషన్ల కక్కుర్తితో నిబంధనలు పక్కనపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నాణ్యత లేకుండా నిర్మించి, కేసీఆర్ కుటుంబంతో కలిసి వేల కోట్లు దోచుకున్నది చాలక, ఇప్పుడు ఇంకా సిగ్గులేకుండా కుంగిపోయిన మేడిగడ్డ వద్ద రాజకీయాలు చేయడానికి పర్యటనలు చేస్తున్నారా అని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధును మహాముత్తారం సర్పంచ్, కాటారం సబ్ డివిజన్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొండగొర్ల బాపు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఇసుక క్వారీల పాలసీని తెచ్చి అడ్డగోలుగా వేల కోట్లు దోచుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఆ దోపిడీలో పుట్ట మధు కుటుంబానిదే ప్రధాన భాగస్వామ్యమని ఆరోపించారు. మధు సొంతంగా రూ. 900 కోట్లు దోచుకున్న మాట నిజం కాదా అని ప్రశ్నించారు. ఇసుక క్వారీలపై మాట్లాడే నైతిక హక్కు మధుకు లేదన్నారు.మంథని నియోజకవర్గంలోని ఒక్క ఎకరానికైనా కాళేశ్వరం నీళ్లు తెచ్చేలా కేసీఆర్‌ను నిలదీసే ధైర్యం చేయకుండా, కమిషన్ల కోసం మోనంగా ఉండి ఈ ప్రాంత రైతులకు మధు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గాన్ని వదిలి ఇతర జిల్లాలకు నీటిని తరలిస్తుంటే నోరు మెదపని మధు, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని మేడిగడ్డ వద్ద నీళ్లు వృథాగా పోతున్నాయని మొత్తుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేస్తే ప్రాజెక్టు మొత్తానికే ప్రమాదమని కేంద్ర ప్రభుత్వ నివేదికలు స్పష్టం చేసినప్పటికీ, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే మాజీ ఎమ్మెల్యేలతో కలిసి పర్యటనల డ్రామాలుడుతున్నారని విమర్శించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ ప్రాంత ప్రజలకు నీతి, నిజాయితీతో సేవ చేస్తున్నారని, అవినీతికి, హత్య రాజకీయాలకు దూరంగా ఉండే నాయకుడని కొండగొర్ల బాపు కొనియాడారు. అందుకే ఈ ప్రాంత ప్రజలు ఆయనను భారీ మెజార్టీతో గెలిపించారని, ప్రతి ఎన్నికల్లో మధు లాంటి అవినీతిపరులకు తగిన బుద్ధి చెబుతున్నా ప్రవర్తనలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. ఇక్కడ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును కూడా కట్టకుండా అడ్డుకుని సాగునీరు అందకుండా చేసిన చరిత్ర బిఆర్ఎస్ పాలనదేనని దుయ్యబట్టారు. ఇకనైనా ఉనికి చాటుకునే పర్యటనలు మానుకోవాలని, మంత్రి శ్రీధర్ బాబుపై గానీ, శ్రీను బాబుపై గానీ అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలే మళ్లీ తగిన రీతిలో బుద్ధి చెబుతారని కొండగొర్ల బాపు హెచ్చరించారు.



తొర్రూరు వార్త

## విద్యార్థుల సామర్థ్యాల కనుగుణంగా బోధన ఉండాలి

- జిల్లా కలెక్టర్, స్నేహ శభరీష్

నెల్లికుదురు నవంబర్ 04 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు బుధవారం మండలంలోని , నైనాల, పార్వతమ్మ గూడెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి తరగతి గదులను, పరిసరాలను, టాయిలెట్స్, పరిశీలించారు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేశారు, అనంతరం తరగతి గదిలో పిల్లలతో మాట్లాడారు వారి విద్యా సామర్థ్యాలు ఎఫ్ఎల్ఎన్, ఫౌండేషన్ లెట్రిసి,న్యూమరైజేషన్ (స్పాట్ అసెస్మెంట్ ) స్వయంగా పరిశీలించారు, క్షేత్రస్థాయిలో పిల్లల విద్యాసామర్థ్యాలను పెంచడం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతూ సౌకర్యాలను కల్పిస్తూ నూతన విద్యా విధానం ద్వారా డిజిటల్ తరగతుల ద్వారా విద్యాబోధనలు అందించడం జరుగుతుందని అందులో భాగంగానే, రెండవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు పిల్లల యొక్క విద్యా సామర్థ్యాలను పరీక్షి ంచి వారికి ఇవ్వవలసిన శిక్షణ విద్యా బోధనల గురించి నిర్వహించే కార్యక్రమం స్పాట్ అసెస్మెంట్ అన్నారు , ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా సబ్జెక్టుల వారిగా, బోధించడం జరుగుతుందని, జిల్లాలో ప్రాథమిక పాఠశాల ప్రైమరీ స్థాయిలో ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందాలు తరచుగా పాఠశాలలు సందర్శిస్తూ పిల్లల యొక్క విద్య అంశాలపై పరీక్షి ంచి ఆన్లైన్లో నమోదు చేస్తారని తెలిపారు,ఇప్పటికే జిల్లాలో ఇంగ్లీష్ భాష పై నైపుణ్యత పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమం (లీఫ్), ఎఫ్ ఎల్ ఎన్, ను ప్రవేశపెట్టి విద్యార్థిని విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా బోధించడం జరుగుతుందన్నారు పాఠశాల తనిఖీకి మళ్లీ వచ్చే సమయానికి పిల్లల విద్యా సామర్థ్యాలు పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు,విద్యార్థినీ, విద్యార్థులకు అత్యుత్తమ బోధనలు అందించడం కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అందులో భాగంగానే నాణ్యమైన మధ్యాహ్న భోజనం,వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న పిల్లలను గుర్తించి ప్రత్యేక తరగతులు ఇవ్వడం జరుగుతుందని, అన్ని విద్యాసంస్థల లోని పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి వసతి గృహం పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించి పిల్లలు,ఉపాధ్యాయుల హాజరు శాతం పక్కాగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ ఎఫ్ఆర్ ఎస్, ఆన్లైన్ నమోదు ద్వారా సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సింగారపు కుమార్ ఏసీజీ శ్రీరాములు, మండల విద్యాశాఖ అధికారి అంగోత్ రాం దాస్, ఏపంఒ వెంకటేశ్వర్లు, పానెల్ ఇన్స్పెక్షన్ సభ్యులు యాదగిరి, ప్రధానోపాధ్యాలు హెచ్,నరేందర్ కుమార్ సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.



## ఏవైసీ స్వర్ణోత్సవాలకు ఆహ్వానం

కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త:



అంబేద్కర్ యువజన సంఘం (ఎవైసి)స్వర్ణోత్సవాలకు హాజరుకావాలని రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని ఆ సంఘ ప్రతినిధులు ఆహ్వానించారు. అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహించనున్న వార్షికోత్సవాలకు ఆహ్వానించేందుకు ఏవైసీ మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి బుధవారం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో కలిసి వెళ్లి నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘం 50 ఏళ్ల ప్రస్థానంలో చేపట్టిన కార్యక్రమాలను ఆయనకు వివరించారు. స్వర్ణోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థాపకులు ఇండియన్ ఇన్ఫర్మేషన్ జేబీ రాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిప్పలపల్లి అవిలయ్య, జనరల్ సెక్రెటరీ బొమ్మెర్ల నాగరాజు, జిల్లా ప్రెసిడెంట్ కామ సంజీవరావు, ఉపాధ్యక్షులు మందల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:



స్వేరో ఆత్మీయ సమ్మేళన వాల్ పోస్టర్‌లను మండల కేంద్రం చెన్నారావుపేటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 22న స్వేరోస్ జాతీయ ఆత్మీయ సమ్మేళనం జరగనుండి. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల ఇంచార్జి జక్క అశోక్‌యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యత, ఆత్మగౌరవం విద్య, సామాజిక చైతన్యాన్ని పెంచేందుకు స్వేరోస్ ఎంతో కృషి చేస్తుందన్నారు. యువకులు, విద్యావంతులు, మేదావులు, విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో నర్సంపేట కన్వీనర్ సురేష్, మండల ఇంచార్జి ఈదునూరి యాకన్న, చిలువేరు చిరంజీవి, సొసైటి మాజీ చైర్మన్ మురహరి రవి, మాదాసి కుమార్, కుండె మల్లయ్య, ఎండి రఫి, కుసుమ నరేందర్, కందకట్ల సాంబయ్య, గోవిందు, మురహరి, నర్మెట్ట సాంబయ్య, నమిండ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు లక్ష్మణ్‌గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలి

**నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్‌గౌడ్ కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు పరికి కోర్నెల్ మాదిగ, ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ ముప్పు కృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల శారీరక మానసిక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న బచ్చన్నపేట పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియాతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, ఉద్యమకారులు మామిండ్ల పెద్ద ఐలయ్య ,యన్నమల్ల నర్సయ్య, కొత్తగట్టు ప్రభాకర్, కొండ్లె రమేష్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:



మండలంలోని అక్కలచెడ గ్రామ శివారు కట్టయ్యపల్లిలో మృతురాలి కుటుంబాన్ని వివిధ పార్టీలకు చెందిన నాయకులు పరామర్శించారు. కట్టయ్యపల్లికి చెందిన ఈగ ఉమాదేవి అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ మురహరి రవి, కుండె మల్లయ్య, ఎండి. రఫి, కుసుమ నరేందర్, ఎంఏ గఫర్, కందకట్ల సాంబయ్య, శ్రీధర్‌రెడ్డి, రాసమల్ల సతీష్, గొడిశాల సురేందర్, మూడు రమేష్, బోడ మురళీనాయక్, జైపాల్‌రెడ్డి ఎడ్ల మల్లయ్య తదితరులు ఉన్నారు. అలాగే విషయం తెలుసుకున్న అక్కలచెడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్ అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట తూటి రమేష్, బోనగిరి సారయ్య, గంట వీరన్న, బాదావత్ వీరు, బొంత సురేష్, లక్క ఇంద్రయ్య, తేజావత్ శివ, సిద్ద జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న కాటం భాస్కర్‌కు ఘన సన్మానం

**- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్**

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:



నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కాటం భాస్కర్‌కి నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కాటం భాస్కర్ కమిషనర్‌గా ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. ప్రజలకు అందించిన సేవలు, విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత అభినందనీయమని తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయనకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కౌన్సిలర్లు బీరం భరత్ రెడ్డి, మాదాసి రవి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, కటారి ఉత్తమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హుడైన ప్రతి పట్టభద్రుడు ఓటును నమోదు చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:

అర్హుడైన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయాలని ఇంచార్జి గందె శ్రీనివాస్, సర్పంచ్ సపావట్ కవిత దేవునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మూడు చెక్కలపల్లిలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాజీ అధ్యక్షుడు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడి ఓటు నమోదు చేయాలని, నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షులు మూడు మాంజిలాల్,ఉపఅధ్యక్షులు బోడ సురేష్, గ్రామ ఎన్నికల ఇంచార్జి బానోతు

గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## తెలంగాణ ఉద్యమ కారుని కుటుంబాన్ని ఆదుకోవాలి

కేసముద్రం, నవంబర్ 4, ప్రభాతవార్త:



జనగామ జిల్లా బచన్నపేట పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మ ణ్ గౌడ్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్య చేసుకోవడం చాలా విచారకరం అని వారి కుటుంబానికి కేసముద్రం ఉద్యమ కారుల ఫోరం తరుపున ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నట్లు మలి దశ తెలంగాణ ఉద్యమ విద్యార్థి యువజన జేఏసీ పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో వీరోచిత పోరాటాలు జరిపి పోలీసుల లాఠీ దెబ్బలు తిని ఎన్నో కేసులు ఎదురుకొన్నారని అతని భవిష్యత్తు జీవితం అంధకారం అయిందని, విధిలేని పరిస్థితుల్లో మానసిక సంఘర్షణ గురై ఆత్మ హత్య చేసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి లక్ష్మ ణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు చేసి ఆదుకోవాలని అన్నారు.

## అణిచివేతను అంతం చేయాలి

గంగారం, నవంబర్ 4, ప్రభాతవార్త:



భారతదేశంలో పీడిత ప్రజలపై సాగుతున్న దోపిడీ, పీడన అణచివేతను అంతం చేసేందుకు విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూణెం ప్రభాకర్ అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం గంగారం, కొడిసేలమెట్ట, పందెం, కోమట్ల గూడెం, కాటినాగారం ల వద్ద ఉన్న స్థూపాలపై జండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి,దేశ విముక్తి లక్ష్యంగా సాగిన దీర్ఘకాలిక విప్లవోద్యమంలో అనేకమంది తమ సర్వస్వాన్ని త్యాగం చేసి ప్రజలకు అనేక విజయాలను సాధించి పెట్టారని వారి ఆశయాలను నేటి యువత కొనసాగించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, ప్రశ్నించే వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని, ఏజెన్సీ ప్రాంత ప్రజల హక్కులైన సంపద వనరులను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్న విధానాలపై పోరాడాలని, పెట్టుబడిదారీ అనుకూల విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలు పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి అమర వీరులను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు ఈక బిక్షం, కురుసం రంగయ్య, జోగ రాములు, కురుసం సురేష్ పూనెం రవికుమార్ నాగేశ్వరరావు వీరస్వామి వెంకన్న అరుణ లక్ష్మి రామప్కాల్గొన్నారు.



శ్రీను నాయక్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు ధరవాత్ భోజ్య నాయక్, ఎండీ సర్వర్ మియా, వార్డు సభ్యులు ఇస్లావత్ రవీందర్, బానోతు ప్రేమ్ కుమార్, సినియర్ నాయకులు ఇస్లావత్ నెహ్రూజీ, మూల ప్రశాంత్ రెడ్డి, నాయకులు బానోతు సాయిలు, బానోతు రవీందర్, బానోతు రవి, సపావట్ రవి, పబ్బోజు ఉమేష్, భూక్య రమేష్, సపావట్ రవి, మూడు దినేష్, భూక్య నితిన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపునీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలు పెంపొందించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పంటకుంటల నిర్మాణంతో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు.బుధవారం జిల్లాలోని లింగాల ఘనపురం మండలం, సిరిపురం గ్రామంలోని రైతుబసవగాని మహేష్ వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన పంటకుంటను (ఫామ్ పాండ్) జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి, పొలంలో పంటకుంట నిర్మాణం, దాని వినియోగం, వర్షపు నీటినిల్వకు కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నీటివనరుల సంరక్షణకు పంటకుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వర్షపునీటి సంరక్షణతోపాటు భూగర్భజలాల పెంపునకు కూడా ఇటువంటి నిర్మాణాలు దోహదపడతాయని తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షపాతం హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకొని రైతులు అందుబాటులో ఉన్న నీటివనరులను పొదుపుగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. పంటకుంటల ద్వారా వర్షపు నీటిని నిల్వచేసుకొని అవసరమైన సమయంలో వినియోగించుకోవడం వల్ల పంటలకు నీటిభద్రత కల్పించుకోవచ్చని, రైతులు ఇటువంటి నీటిసంరక్షణ నిర్మాణాల ప్రాధాన్యతను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని స్పష్టంచేశారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికాసోనీ, ఏడీఏ వసంత సుగుణ, డీపీఎంలు జ్యోతి, నళిని, ఇతర సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**- జీవామృతం -అగ్నాస్త్రం తయారీ వినియోగంపై అవగాహన కల్పించాలి..:**

జీవ వనరుల కేంద్రంద్వారా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు.బుధవారం జిల్లాలోని



లింగాల ఘనపురం మండలం, సిరిపురం గ్రామంలో ఏర్పాటుచేసిన జీవ వనరులకేంద్రం (బయో రిసోర్స్ సెంటర్ -బీఆర్‌సీ)ను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి, కేంద్రం నిర్వహణ, ఉత్పత్తుల తయారీ, రైతులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన వివిధ రకాల జీవఆధారిత ఎరువులు, కీటక నివారణ ద్రావణాల తయారీ విధానం, వాటి వినియోగం, రైతులకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి సిద్ధమైన పద్ధతులద్వారా పంటలు సాగుచేసేలా రైతులను ప్రోత్సహించేందుకు జీవ వనరుల కేంద్రం కీలకంగా పనిచేస్తోందని వెల్లడించారు. ఈఉత్పత్తుల తయారీ విధానం, వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను క్షేత్రస్థాయిలో విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పారదర్శకంగా అంగన్‌వాడీ పోస్టుల భర్తీ

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**

**ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారుల మాటలు నమ్మొద్దని సూచన.**

**నాలుగు రోజులపాటు ఇంటర్వ్యూలు నిర్వహణ.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త నవంబరు 4:**

జిల్లాలో అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపడుతున్నామని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్యర్థులకు సూచించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన ఐదుగురు సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కమిటీలో ఆర్డీఓ కృష్ణవేణి, ఎస్‌డీసీ ప్రతాప్, డీఎంహెచ్‌ఓ గోపాలరావు, డీడబ్ల్యూఓ ప్రేమలత సభ్యులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థుల అర్హతలను పరిశీలించి నిబంధనల ప్రకారం ఎంపిక చేపడుతున్నామని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో దళారుల ప్రమేయానికి తావులేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించారు. తాడ్వాయి, వెంకటాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 31 అంగన్‌వాడీ టీచర్, 104 హెల్పర్ పోస్టుల భర్తీకి నవంబరు 4 నుంచి 7వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు తాడ్వాయి ప్రాజెక్టు పరిధిలోని టీచర్ పోస్టులకు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు.నవంబరు 5న వెంకటాపురం ప్రాజెక్టు టీచర్ పోస్టులకు, 6న తాడ్వాయి ప్రాజెక్టు హెల్పర్ పోస్టులకు, 7న వెంకటాపురం ప్రాజెక్టు హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి. రాజారెడ్డి**





**వరంగల్ నవంబర్ 4 ప్రభాతవార్త**

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.వోలు ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షి ంచారు. ఆయా కార్యక్రమాల అమలులో ఉన్న పెండింగ్ పనులు బ్యాక్‌లాగ్‌లను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని, కార్యక్రమాల అమలులో మరింత పురోగతి సాధించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, సంబంధిత కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ డి.ఎం.హెచ్.వో డాక్టర్ ఐ. ప్రకాష్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సజిదా, డాక్టర్ ఇఖ్తిదార్ అహ్మద్, డాక్టర్ మనసా, జిల్లా మలేరియా అధికారి రజని, ఎస్.వో ప్రసన్న కుమార్, డిప్యూటీ డిఈఎంవో వెంకటేశ్వర్లు, హెచ్ఈవో సదానందం, హెచ్వో ప్రకాష్ రెడ్డి, హెచ్ఎస్ అమ్జద్ అలీ జిల్లా కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అస్తమయం వేళ.. ఆకాశంలో బంగారు కావ్యం!

**మేఘాలపై ప్రకృతి రంగుల సంతకం**

**పసర సమీపంలో కనువిందు చేసిన అరుదైన దృశ్యం**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త:**

ఆకాశం అందాల చిత్రపటమైంది.. అస్తమిస్తున్న సూర్యుడి వెలుగులు మేఘాలకు బంగారు రంగును అద్దాయి. పసర గ్రామ సమీపంలో సాయంత్రం వేళ ఆవిష్కృతమైన ఈ అద్భుత దృశ్యం అటుగా వెళ్లేవారిని కాసేపు ఆగి చూసేలా చేసింది. ప్రకృతి గీసిన ఈ రంగుల చిత్రాన్ని పలువురు తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.




# పోలీసు ఉద్యోగాలు సాధించేలా యువతకు ప్రభుత్వం అండ

**మంత్రి సీతక్క**

**శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త నవంబరు 4:**



యువత లక్ష్య సాధనకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి పోలీసు ఉద్యోగాలు సాధించాలని అభ్యర్థులకు సూచించారు. బుధవారం ములుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో పోలీసు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంత్రి పరిశీలించారు. అభ్యర్థులతో మాట్లాడి వారి చదువు, శిక్షణ విధానం, వసతి సౌకర్యాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభ్యర్థులు లక్ష్యంపై దృష్టి సారించి క్రమశిక్షణతో శిక్షణ పొందాలని సూచించారు. ఎక్కువ మంది ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించడంతోపాటు తదుపరి దశల్లోనూ ప్రతిభ కనబరిచి పోలీసు ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. వారి విజయానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం శిక్షణార్థులతో కలిసి మంత్రి సీతక్క భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, డీఎస్పీ రవీందర్, ఆర్ఐ, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.



# ఉచిత బస్సు పథకాన్ని పునఃసమీక్షించాలి

**-ఉద్యోగులు,పింక్ రేషన్ కార్డుదారులను పథకం నుంచి మినహాయించాలి**

**-తెల్ల రేషన్ కార్డుదారులకే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి**

**-టికెట్ కొనుగోలు చేసినా సీట్లు దొరకక పురుషుల అవస్థలు**

**-రద్దీతో నిలబడే ప్రయాణం తప్పడం లేదని పురుషుల ఆవేదన**



**బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్4:**

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకం వల్ల మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతున్నప్పటికీ, బస్సుల్లో పెరుగుతున్న రద్దీ ఇతర ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉచిత బస్సు ప్రయాణం కారణంగా బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగడంతో టికెట్ కొనుగోలు చేసి ప్రయాణిస్తున్న పురుషులకు సీట్లు దొరకడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది.డబ్బులు పెట్టి టికెట్ తీసుకున్నప్పటికీ కూర్చునేందుకు సీటు లభించక గంటల తరబడి నిలబడే ప్రయాణం చేయాల్సి వస్తోందని పలువురు పురుష ప్రయాణికులు వాపోతున్నారు. రద్దీ కారణంగా వృద్ధులు,అనారోగ్యంతో ఉన్నవారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. మరోవైపు ఆర్థికంగా స్థిరపడిన మహిళలు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవడం కంటే టికెట్ తీసుకొని ప్రయాణించే విధానం ఉండాలని కొందరు మహిళలు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న మహిళలను,పింక్ రేషన్ కార్డుదారులను ఉచిత ప్రయాణ పథకం నుంచి మినహాయించాలని కోరుతున్నారు.తెల్ల రేషన్ కార్డులు కలిగిన పేద,నిరుపేద కుటుంబాల మహిళలకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొనసాగించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం ఈ పథకంపై సమగ్రంగా పునఃసమీక్ష చేసి అర్హులైన పేద మహిళలకు మాత్రమే ప్రయోజనం కలిగేలా మార్పులు తీసుకురావాలని కోరుతున్నారు.అదే సమయంలో టికెట్ కొనుగోలు చేసే పురుష ప్రయాణికులకు కూడా సీట్ల కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడంతో పాటు ఇతర ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం సమతుల్యమైన నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.